News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :290 | ఖమ్మం | సోమవారం డిసెంబర్ 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## సర్పంచ్ పదవికి రూ.73 లక్షల వేలం.. గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవ తీర్మానం!



- నల్గొండ జిల్లా బంగారిగడ్డ గ్రామంలో చోటుచేసుకున్న వైనం
- గ్రామాభివృద్ధి కోసం రూ.73 లక్షలు వెచ్చిస్తానని హామీ
- వేలంలో పదవిని దక్కించుకున్న మహమ్మద్ సమీనా ఖాసీం
- పోటీ నుంచి తప్పుకున్న ఇతర అభ్యర్థులు
- అధికారికంగా ఖరారు కావాల్సి ఉన్న ఏకగ్రీవం

వివరాలు 2లో..

## తీవ్ర వాయుగుండంగా బలహీనపడిన దిత్వా తుపాను

### కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు




తమిళనాడు, పుదుచ్చేరి తీరం వెంట ఉత్తరం దిశగా కదులుతూ రెండు రోజులుగా తీరప్రాంత జిల్లాల ప్రజల్ని వణికిస్తున్న దిత్వా తుపాను ఆదివారం సాయంత్రం తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. సోమవారం ఉదయానికి ఇది మరింత బలహీనపడి

వివరాలు 2లో..

## పేదల సేవలో కార్యక్రమంలో నేతలందరూ పాల్గొనాలి

### నిరంతరం ప్రజల్లో ఉంటేనే రాణింపు చంద్రబాబు



అమరావతి, నవంబర్ 30: పేదల సేవలో కార్యక్రమంలో ప్రతీ నేతా పాల్గొనాలని సీఎం చంద్రబాబు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ప్రజల్లో నిరంతరం ఉంటేనే మంచి రాజకీయ నేతలుగా రాణించగలరని స్పష్టం చేశారు. ప్రజల కష్ట నష్టాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీని అన్ని స్థాయిల్లో నేతలు పేదల సేవగా భావించాలని స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీలో నేతల భాగస్వామ్యం 16 వేల నుంచి 25 వేలకు పెరిగిందన్న చంద్రబాబు దీనిని 35 వేలకు తీసుకెళ్లాలని లక్ష్యాన్ని నిర్ధేశించారు.

# క్యూర్.. ప్యూర్.. రేర్



- తెలంగాణ కొత్త ముఖచిత్రం ఇదే
- ఆదాయం పెంచడం.. పేదలకు పంచడమే లక్ష్యం
- బలమైన ఆర్థిక వ్యవస్థగా రాష్ట్ర అభివృద్ధే మా ధ్యేయం: సీఎం రేవంత్‌రెడ్డి
- తెలంగాణ రైజింగ్ విజన్ 2047పై సీఎం సమీక్ష.. సమిట్ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

: రాష్ట్రాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్).. పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ(ప్యూర్).. రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ(రేర్)గా అభివృద్ధి చేయబోతున్నామని.. తెలంగాణ కొత్త ముఖ చిత్రం ఇదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఈ మూడు రకాల ప్రణాళికలను క్రోడీకరించి తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఈ మూడింటికి సంబంధించి ఏమేమి చేయబోతున్నామో సవివరంగా పొందుపరుస్తామని చెప్పారు. విజన్ డాక్యుమెంట్.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌పై సచివాలయంలో ఆదివారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "యువత, మహిళలు, రైతులు, వివిధ సామాజిక వర్గాల ప్రజలందరి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని.. అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ఆదాయాన్ని పెంచాలి.. పేదలకు పంచాలి అనే విధానంతో ముందుకెళ్తున్నాం. మా దార్శనికతే.. మా భవిష్యత్ ప్రణాళిక. దీని కోసమే ఈ గొప్ప సమిట్‌ను ఏర్పాటు చేస్తున్నాం. దీనికి అందరినీ ఆహ్వానించి, వారి సూచనలు, సలహాలు, అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని.. తెలంగాణను ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి మేము ముందుకు వెళ్తున్నాం" అని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

**ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి క్యూర్**

"హైదరాబాద్ నగరానికి మణిహారం ఔటర్ రింగ్ రోడ్. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం మొత్తం.. గతంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ.. ఇలా నాలుగు రకాలుగా పాలన సాగుతుండేది. ఈ నాలుగు వ్యవస్థల మధ్య సమన్వయం ఉండేది కాదు. గందరగోళ పరిస్థితులు ఉండేవి. ట్రాఫిక్ జామ్‌లే కాకుండా.. వర్షాలొచ్చినప్పుడు రకరకాల సమస్యలను

వివరాలు 2లో..



## రాహుల్.. 'హిల్ట్' కుంభకోణంపై స్పందించండి

### కాంగ్రెస్ అగ్రనేతకు కేటీఆర్ బహిరంగ లేఖ

: 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్(హిల్ట్) పాలసీ' పేరిట సీఎం రేవంత్‌రెడ్డి భారీ కుంభకోణానికి తెరలేపారని, దీనిపై స్పందించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఆదివారం బహిరంగ లేఖ రాశారు. "హైదరాబాద్‌లోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్లలో మునుపటి ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయి. వీటిని మొదట పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన, దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారు. కొత్త హిల్ట్ పాలసీ కింద పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు వాటిని వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవడానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం విలువలో కేవలం 30% మాత్రమే చెల్లిస్తే చాలనే నిబంధన తీసుకొచ్చారు. ప్రస్తుతం రూ.లక్షల కోట్ల విలువైన భూములను కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు.. నామమాత్రపు ధరకే ఈ విధానం క్రమబద్ధీకరిస్తుంది. ఈ ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంపై కూడా సందేహాలున్నాయి. కేవలం డబ్బులు దండుకోవాలనే ఆలోచనతోనే కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటుతనం ప్రదర్శిస్తోంది. ఈ విధానం వల్ల తెలంగాణ ప్రజలకు సుమారు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇంత పెద్దఎత్తున జరుగుతున్న

వివరాలు 2లో..

## కాళ్లపై నిలబడి.. దారుణంగా కొట్టి..

### నాలుగేళ్ల పాపపై ఆయా కర్కశత్వం



అభం శుభం తెలియని నాలుగేళ్ల చిన్నారిపై ఓ ప్రైవేటు పాఠశాల ఆయా అమానుషంగా వ్యవహరించింది. పాప తండ్రి తనను తిట్టాడనే అక్కసుతో చిన్నారిని అత్యంత దారుణంగా కొట్టింది. మానవత్వాన్ని మరిచి.. పాప కాళ్లపై నిలబడి చితకబాదింది. హైదరాబాద్‌లోని షాపూర్‌నగర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం..

వివరాలు 2లో..

## భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల: 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం

- మహిళల క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్‌ల విజయాలపై ప్రత్యేక అభినందనలు
- అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని
- డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్‌లోనూ పతకాల పంట పండించిన భారత క్రీడాకారులు
- విజేతల ధైర్యం, పట్టుదల దేశానికే స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య



వివరాలు 2లో..

## 70 లక్షల ఎకరాలకు రైతుభరోసా ఎగవేతకు కుట్ర




యాసంగిలో 70 లక్షల ఎకరాలకు సంబంధించి రైతుభరోసా ఎగవేతకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. సాగుచేసిన భూములకే 'రైతుభరోసా' వేస్తామని ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యతో ఇది నిరూపితమవుతోందన్నారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో 11 సార్లు రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో వేసినట్లు చెప్పారు. కరోనా సమయంలోనూ ఈ పథకాన్ని ఆపలేదన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు వచ్చిన సందర్భంగా విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. "ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడే రైతుభరోసా నిధులిస్తోంది. ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీఇచ్చిన విధంగా మూడు పంటలకు రైతుబంధు వేయాలి. యాసంగిలో.. సాగుచేసే పంటలకే రైతుభరోసా ఇస్తామనడం సరికాదు. గత ఏడాది కొన్న సన్నవడ్లకు సంబంధించిన బోనస్ రూ.1,150 కోట్లు ఇప్పటికీ చెల్లించలేదు. మక్కలు, సోయాల కొనుగోళ్లు

వివరాలు 2లో..

## 'ఐబొమ్మ' వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను

- 'ఐబొమ్మ' రవిని కాదు, సినిమా మాఫియాను ఉరితీయాలన్న నారాయణ
- వందల రూపాయల టికెట్ ధరల వల్లే ఇలాంటివి పుట్టుకొస్తున్నాయని వెల్లడి
- వ్యవస్థలోని లోపాలే రవి లాంటి వారిని తయారుచేస్తున్నాయని వ్యాఖ్యలుస
- ఒక హిడ్మాను చంపితే వెయ్యి మంది పుడతారన్న నారాయణ

వివరాలు 2లో..



## ప్రతిభావంతులైన భారతీయులతో అమెరికా ఏళ్లుగా ప్రయోజనం పొందింది



అపార ప్రతిభ గల భారతీయులను నియమించుకొని కొన్నేళ్లుగా అమెరికా చాలా ప్రయోజనాలను పొందిందని టెస్లా అధినేత, అపర కుబేరుడు ఎలాన్ మస్క్ అన్నారు. జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ తన పాడ్ కాస్ట్ 'పీపుల్ బై డబ్ల్యూటీఎఫ్'లో పాల్గొన్న మస్క్ పలు విషయాలు పంచుకున్నారు. ప్రతిభావంతులను నియమించుకునేందుకు తీసుకొచ్చిన హెచ్-1బీ వీసా దుర్వినియోగం ఇటీవల అమెరికాలో పెరుగుతున్న వలస వ్యతిరేక భావనకు కొంతమేర కారణమైనట్లు ఆయన అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వాలు చూసీచూడనట్లు ఉండడం వల్లే ఇలా జరిగిందని పేర్కొన్నారు. వలసలు, వీసాల దుర్వినియోగం, అమెరికాలో స్థిర నివాసం తదితర విషయాలపై

వివరాలు 2లో..

# క్యూర్.. ప్యూర్.. రేర్

ఎదుర్కొంటున్నాం. అందుకోసం ఓఆర్ఆర్ లోపలి భాగాన్ని మొత్తం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి.. ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్)గా పరిగణిస్తున్నాం. ప్రస్తుతం ఇక్కడ ఎన్నో సమస్యలున్నాయి. ఎన్నో రకాల కాలుష్యాలున్నాయి. వాటిని తగ్గించడం, లేకుండా చేయడమే లక్ష్యం. కాలుష్య రహిత నగరం(నెట్ జీరో సిటీ)గా మార్చాలంటే.. చికిత్స చేయాల్సిందే. ఇలాంటి సమస్యల పరిష్కారానికి ఈరోజు కోర్ అర్బన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్ కింద మార్చుతున్నాం. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలన్నింటినీ కూడా బయటకు తరలిస్తాం. చెరువులు, కుంటలు, నాలాలను ప్రక్షాళన చేస్తాం. అత్యధిక వర్షాలు వచ్చినప్పుడు రోడ్ల మీద, కాలనీల్లో వరదల వంటి ఇబ్బందులు తగ్గించడానికి.. ఈ కోర్ అర్బన్ రీజియన్‌ను ఒక యూనిట్‌గా పరిగణిస్తున్నాం. మెట్రో రైలు విస్తరణ, మూసీ పునరుజ్జీవం, ఫ్లై ఓవర్లు, రోడ్ల విస్తరణ, కాలుష్య పరిశ్రమల తొలగింపు.. తదితర ప్రణాళికలను తయారు చేసుకుంటున్నాం.

**వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు నెలవు రేర్**

రీజినల్ రింగ్ రోడ్ ఆవల తెలంగాణ సరిహద్దు వరకూ ఉన్న ప్రాంతానికి రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ(రేర్)గా నామకరణం చేసుకున్నాం. గతంలో పట్టణ ఆధారిత పాలసీలనే తీసుకొచ్చారు. ఇప్పుడు మేము వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను, గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేయదల్చుకోలేదు. దేశంలో విత్తనాల ఉత్పత్తికి మనది అనుకూల రాష్ట్రం. తెలంగాణ ఆర్థిక వృద్ధిలో గ్రామీణ ప్రాంతాల వారినీ భాగస్వాములుగా మార్చదల్చుకున్నాం. ఆర్గానిక్ ఫుడ్స్, అగ్రికల్చర్ పార్కులు, పండ్లు, కూరగాయలు.. వీటికి సంబంధించిన పరిశ్రమలను నెలకొల్పనున్నాం.

బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకోవడానికి.. ప్రజలకిచ్చిన ప్రతి మాట, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి విజన్ డాక్యుమెంట్ సిద్ధమవుతోంది. దీనికి తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అని నామకరణం చేసుకున్నాం.

సీఎం రేవంత్‌రెడ్డి

**నాలెడ్జ్ హబ్‌ను సృష్టించదల్చుకున్నాం**

ఈరోజు మనకు ఆహారానికి ఇబ్బంది లేదు. పౌష్టికాహార సమస్య ఉంది. ప్రజలకు ఇవ్వాల్సిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఇవ్వలేకపోతున్నాం. ఈ సమస్యను ఎలా అధిగమించాలి? నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ ఎలా ఇవ్వాలనేది మా ప్రణాళిక. అలాగే విద్య.. అన్ని గ్రామాలకు, తండాలకు, మారుమూల పల్లెలకు చేరింది. కానీ నాణ్యమైన, సాంకేతికపరమైన విద్య లభించడం లేదు. ఈ రెండింటిని రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, తండాల్లోనూ అందించాలనేది మా ప్రభుత్వం లక్ష్యం. అంతర్జాతీయ విద్యాసంస్థలను రాష్ట్రానికి రప్పించి, ఒక నాలెడ్జ్ హబ్‌ను సృష్టించదల్చుకున్నాం. సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు ఇక్కడ అందుబాటులో ఉంటే.. ఆటోమేటిక్‌గా పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి.. ఈ రాష్ట్రాన్ని 2037 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకనామీగా తీర్చిదిద్దాలనేది మా ధ్యేయం.

6వ తేదీ నాటికి విజన్ డాక్యుమెంట్ సంపూర్ణంగా సిద్ధం కావాలి సోమ, మంగళవారాల్లో విజన్ డాక్యుమెంట్‌ను మంత్రులు, సంబంధిత విభాగాల అధికారులు తమ శాఖ పరిధిలోని ప్రతి అంశాన్ని చర్చించాలి. 2వ తేదీ రాత్రికి నివేదిక సమర్పించాలి. 3, 4 తేదీల్లో అన్ని శాఖలు ఇచ్చిన నివేదికలను సీఎస్, స్పెషల్ సీఎస్, సీఎంవో అధికారులు పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి.. తుది ప్రతి సిద్ధం చేయాలి. 6వ తేదీ కల్లా విజన్ డాక్యుమెంట్ సంపూర్ణంగా సిద్ధం కావాలి. గ్లోబల్ సదస్సు ఏర్పాట్లు, నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం ఉండాలి.

**దార్శనిక పత్రం జాతికి అంకితం**

రాష్ట్ర ప్రభుత్వం గతాన్ని ఒక అనుభవంగా.. ఈ అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలను భవిష్యత్ ప్రణాళికలుగా మార్చుకొని.. 4 కోట్ల తెలంగాణ

ప్రజలకు ఒక అద్భుతమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను అందించాలనే ఆలోచనతో రూపొందిస్తున్న దార్శనిక పత్రాన్ని జాతికి అంకితం ఇవ్వబోతున్నాం. తద్వారా మన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రపంచ దేశాల్లో ఉన్న దిగ్గజ కంపెనీలను, సాంకేతిక నిపుణులను ఇక్కడికి ఆకర్షిస్తున్నాం. ఇందులో దార్శనికత, వ్యూహాత్మక ప్రణాళిక అనే రెండు ప్రధాన అంశాలుంటాయి.

**నేటి నుంచి ఉత్సవాల కౌంట్‌డౌన్**

ప్రజాపాలన ఉత్సవాలు డిసెంబరు 1 నుంచి 13 వరకు ఉంటాయి. ఒక ఆరోగ్యవంతమైన తెలంగాణను అందించాలని నిర్ణయించాం. తెలంగాణ అంటే.. క్రీడలు, పర్యాటకం, వాణిజ్యం, పరిశ్రమలు, ప్రకృతి, వ్యవసాయం.. ఇవన్నీ కూడా రాష్ట్ర పాలసీలో భాగంగా ముందుకెళ్లాలని మంత్రివర్గం నిర్ణయించింది. సోమవారం నుంచి ఉత్సవాల కౌంట్‌డౌన్ మొదలవుతుంది. మాకు రోల్‌మోడల్.. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లు. మా పోటీ అభివృద్ధి చెందిన దేశాలతోనే. ఆయా దేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టకపోతే.. ఏదో కోల్పోతున్నామని ఆయా దేశాల్లోని పెట్టుబడిదారులు అనుకునేలా.. పారిశ్రామికవేత్తలను తెలంగాణకు తీసుకురాబోతున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047.. ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. సమీక్షలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్ అలీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఐఎస్‌బీ ప్రొఫెసర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం పలు సూచనలు చేశారు.

**ప్యూర్... ఒక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్**

ఓఆర్ఆర్ వెలుపల రీజినల్ రింగ్ రోడ్ రాబోతోంది. ఓఆర్ఆర్ 162 కిమీ ఉంటే.. రీజినల్ రింగ్ రోడ్ దాదాపుగా 360 కిమీతో తెలంగాణకు రెండో మణిహారం కాబోతోంది. దీన్ని పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ(ప్యూర్) కింద పాలసీలో తెచ్చుకోబోతున్నాం. ఈ ప్రాంతం ఒక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా ఉంటుంది. ఇందులో భారత్ ఫ్యూచర్ సిటీ, చందన్‌వల్లి-సీతారాంపూర్ కంపెనీల ఐటీ సెజ్‌లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి రాకపోకలకు

కావాల్సిన ప్రణాళికలుంటాయి. బెంగళూరు నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి అమరావతి, అమరావతి నుంచి చెన్నై.. గ్రీన్ ఫీల్డ్ హైవేలతో పాటు.. బుల్లెట్ ట్రైన్‌లకు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని సూత్రప్రాయంగా ఒప్పించాం. దీనివల్ల దూరం తగ్గుతుంది.. రవాణా సులభతరం అవుతుంది. భారతదేశంలో సముద్రతీరం లేని రాష్ట్రం తెలంగాణ. ఈరోజు మచిలీపట్నం పోర్ట్‌కు రాకపోకలను అభివృద్ధి చేస్తున్నాం. మచిలీపట్నానికి గ్రీన్ ఫీల్డ్ డెడికేటెడ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మిస్తున్నాం. ఏపీ ముఖ్యమంత్రితో, దేశ ప్రధానమంత్రితోనూ దీనిగురించి మాట్లాడా. ప్రాథమికంగా దీనిపై ఒక అంగీకారానికి వచ్చాం. తద్వారా మన దేశం నుంచే కాకుండా.. విదేశాల నుంచి కూడా పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాం. తెలంగాణలో ఒకే ఒక విమానాశ్రయం ఉంది. ఇంకా ఎయిర్‌పోర్టులు కావాలని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. అందుకే వరంగల్‌లో ఒక అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాన్ని, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో కూడా విమానాశ్రయాలను నిర్మించాలని నిర్ణయించాం. 'ప్యూర్' ప్రాంతంలో పరిశ్రమలను ఆకర్షించడమే కాకుండా.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించి, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను బలంగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక రూపొందిస్తున్నాం.

# తీవ్ర వాయుగుండంగా బలహీనపడిన దిత్వా తుపాను

మొదటి పేజీ తరువాయి

వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఫలితంగా రాష్ట్రంపై వర్షాల ప్రభావమూ తగ్గనుంది. తుపాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ముసురు వాతావరణం నెలకొంది. చిరుజల్లులు కురిశాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 8 గంటల మధ్య అత్యధికంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో 88.75, జలదంకిలో 56.25, తిరుపతి జిల్లా చిట్టమూరులో 32.75 మి.మీ. వర్షపాతం నమోదైంది.

తీవ్ర వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. తీరం వెంట గంటకు 45 నుంచి 65 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు.. అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.

**ఆర్టీజీఎస్ ద్వారా హోం మంత్రి సమీక్ష**

తుపాను నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితిని హోం మంత్రి అనిత ఆదివారం ఆర్టీజీఎస్ కార్యాలయం నుంచి సమీక్షించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, వైఎస్సార్ కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజల్ని అప్రమత్తం చేయాలని, ప్రాణనష్టం లేకుండా చూడాలని చెప్పారు. దిత్వా తుపాను దృష్ట్యా దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తుపాను సన్నద్ధతపై టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో ఆయన సమీక్షించారు.

తుపాను ప్రభావంతో ముందే పంట కోతలు

**వేల్పూరులో రాత్రివేళ సాగుతున్న వరి కోత పనులు**

దిత్వా తుపాను దృష్ట్యా రైతులు ఆందోళన చెందుతున్నారు. మారిన వాతావరణ పరిస్థితుల్లో ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఎక్కడ నేలపాలవుతుందనే భయం వారిని వెంటాడుతోంది.

దాంతో వరి పంట పూర్తి స్థాయిలో కోతకు రాకపోయినా ముందస్తుగానే కోసేస్తున్నారు. ఒక్కసారిగా అన్నదాతలు పంట కోత పనులు చేపట్టడంతో కూలీలు, యంత్రాలకు డిమాండ్ ఏర్పడింది. గతంలో యంత్రంతో ఎకరా పంట కోయడానికి రూ.2,500 ఉండగా, ప్రస్తుతం రూ.4 వేలకు పైనే తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. యంత్రాలు, కూలీల కొరత ఉండడంతో కృష్ణా జిల్లా కంకిపాడు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన కౌలు రైతు కొలుగుమట్టి నాగేశ్వరరావు రాత్రివేళ హార్వెస్టర్‌తో పంటను కోయించారు. ఎందరో రైతులు ఇలాగే కంటి మీద కునుకు లేకుండా పంటను రక్షించుకోవడానికి పొలాల్లో కాపలా కాస్తున్నారు.

# ప్రతిభావంతులైన భారతీయులతో అమెరికా ఏళ్లుగా ప్రయోజనం పొందింది

మొదటి పేజీ తరువాయి

ఇటీవల కాలంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న తరుణంలో మస్క్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత అధ్యక్షుడు బైడెన్ పరిపాలనలో సరిహద్దుల్లో ఎలాంటి నియంత్రణ లేదని, దీంతో అక్రమ వలసలు పెరిగినట్లు మస్క్ పేర్కొన్నారు. వలస వ్యతిరేక భావనలపై ఇది ప్రతికూల ప్రభావం చూపినట్లు వెల్లడించారు. అమెరికాకు అక్రమంగా వచ్చిన వారు ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం.. వలసలు పెరగడానికి దోహదం చేస్తుంది. అక్రమంగా వలస వచ్చిన వారికి ప్రభుత్వ ప్రయోజనాలు అందకుండా చూడాలి. వలసల కట్టడికి సరిహద్దుల వద్ద నియంత్రణ కచ్చితంగా పాటించాలి. లేకుంటే హస్యాస్పదంగా ఉంటుందని మస్క్ అన్నారు. ప్రతిభావంతుల కొరత ఎప్పుడూ ఉంటుందని, కొన్ని కష్టమైన లక్ష్యాల కోసం

ప్రతిభావంతుల నియామకం తప్పనిసరి మస్క్ పేర్కొన్నారు. అయితే కొన్ని కంపెనీలు ఖర్చు తగ్గింపుపైనే దృష్టిపెడతాయని, ఒక అమెరికన్ ఉద్యోగికి చెల్లించాల్సిన జీతంతో పోలిస్తే ఇతర దేశాల ఉద్యోగులు తక్కువ జీతానికి దొరికితే కంపెనీలు వారినే నియమించుకుంటాయన్నారు. తన కంపెనీలు అయిన టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విటర్) ప్రతిభావంతులను తీసుకోవడానికి చూస్తాయని, వారికి సగటు కంటే ఎక్కువ జీతాలు అందుకుంటారని తెలిపారు. కొన్ని ఔట్‌సోర్సింగ్ కంపెనీలు హెచ్-1బీ వీసాల వ్యవస్థను దెబ్బతీశాయి. ఈ వ్యవస్థను అరికట్టాల్సిన అవసరం ఉంది. అయితే హెచ్-1బీ వీసాలను ఆపేయాలని తాను పేర్కొనలేదని మస్క్ వివరించారు. ఇక అమెరికాలో ఉద్యోగం కోసం కలలుకంటున్న భారతీయులను ఉద్దేశించి మస్క్ మాట్లాడుతూ.. ఎవరైతే తాము తీసుకుంటున్నదానికంటే సమాజానికి ఎక్కువగా ఉపయోగపడతారో వారిని తాను గౌరవిస్తానన్నారు. సమాజానికి ఎప్పటికీ ఒక సహాయకారిగా ఉండాలని, తాము పొందే ప్రయోజనాల కంటే సమాజానికి ఇచ్చే దానిపైనే ఎక్కువగా దృష్టి సారించాలని మస్క్ సూచించారు.

# 70 లక్షల ఎకరాలకు రైతుభరోసా ఎగవేతకు కుట్ర

- మొదటి పేజి తరువాయి

జరిగి నెలలు గడుస్తున్నా చెల్లింపులు చేయలేదు. రైతులూ తస్మాత్ జాగ్రత్త.. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఓడిస్తేనే రైతుభరోసా, బోనస్, పంటల బీమా వస్తాయి" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ శివకుమార్, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'ఐబొమ్మ' వెబ్‌సైట్‌లో నేను కూడా సినిమాలు చూశాను: సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

సీపీఐ అగ్రనేత కె.నారాయణ 'ఐబొమ్మ' వెబ్‌సైట్ వ్యవహారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐబొమ్మ రవిని శిక్షించడం కంటే అసలైన సినిమా మాఫియాను ఉరితీయాలని, అప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. తాను కూడా ఐబొమ్మలో ఉచితంగా సినిమాలు చూశానని ఈ సందర్భంగా నారాయణ వెల్లడించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.టికెట్ ధరలను రూ.600-700కు పెంచితే సామాన్యులు సినిమాలు ఎలా చూస్తారని ఆయన ప్రశ్నించారు. "కోట్లు ఖర్చుపెట్టి, టికెట్ ధరల కోసం అడుక్కుంటారు. సామాన్య ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం సాయం చేస్తుందా? కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వారిని ఐబొమ్మ రవి దెబ్బకొట్టారు" అని నారాయణ వ్యాఖ్యానించారు. ఒకరిని జైల్లో వేయడం వల్ల ప్రయోజనం లేదని, వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని సూచించారు.

వ్యవస్థలోని లోపాలను సరిచేయనంత కాలం ఇలాంటి వ్యక్తులు పుట్టుకొస్తూనే ఉంటారని నారాయణ హెచ్చరించారు. "ఒక ఐబొమ్మ రవిని జైలులో వేస్తే మరో వంద మంది వస్తారు. అదే విధంగా, మావోయిస్టు నేత హిడ్మాను చంపడం ద్వారా వెయ్యి మంది హిడ్మాలు పుడతారు" అని అన్నారు. వ్యవస్థాగత వైఫల్యాల వల్లే రవి లాంటి వారు తప్పుడు మార్గంలోకి వెళుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.వ్యక్తులను శిక్షించడం సమస్యకు పరిష్కారం కాదని, అసలు సమస్య వ్యవస్థలోనే ఉందని నారాయణ స్పష్టం చేశారు. ఈ వ్యవస్థే ఐబొమ్మ రవి లాంటి వ్యక్తులను సృష్టిస్తోందని, లోపాలను సరిదిద్దకపోతే భవిష్యత్తులోనూ ఇలాంటి వారు వస్తూనే ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# రాహుల్.. 'హిల్ట్' కుంభకోణంపై స్పందించండి

- మొదటి పేజి తరువాయి

అక్రమాలపై మీకు ఇప్పటి వరకూ తెలియకపోతే.. ఇకనైనా స్పందించి అడ్డుకోవాలి. మీరు మౌనంగా ఉంటే.. ఈ భారీ కుంభకోణంలో కాంగ్రెస్ పార్టీకి, మీకు కూడా భాగస్వామ్యం ఉందని భావించాల్సి వస్తుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సర్పంచ్ పదవికి రూ.73 లక్షల వేలం.. గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవ తీర్మానం!

- మొదటి పేజి తరువాయి

నల్గొండ జిల్లాలో ఒక గ్రామ సర్పంచ్ పదవిని వేలం వేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామాభివృద్ధి కోసం ఏకంగా రూ.73 లక్షలు వెచ్చిస్తానని హామీ ఇచ్చిన అభ్యర్థికి గ్రామస్థులు మద్దతు పలికారు. దీంతో ఆ పంచాయతీ ఏకగ్రీవం అయింది.వివరాల్లోకి వెళ్తే, నల్గొండ జిల్లాలోని బంగారిగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి 11 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, ఎన్నికల కంటే గ్రామాభివృద్ధే ముఖ్యమని భావించిన గ్రామస్థులు సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేయాలని నిర్ణయించారు. దీనిపై చర్చించేందుకు గ్రామస్థులంతా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా, ముగ్గురు అభ్యర్థులు గ్రామంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి, ఇతర పనులకు తాము నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. దీంతో గ్రామ పెద్దలు వారి మధ్య వేలం నిర్వహించారు. ఈ వేలంలో మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి గ్రామాభివృద్ధికి రూ.73 లక్షలు ఇస్తానని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

ఆమె ఆఫర్‌కు మిగిలిన అభ్యర్థులందరూ అంగీకరించి, తమ నామినేషన్లను ఉపసంహరించుకుంటామని ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. దీంతో బంగారిగడ్డ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం అయింది. దీనిపై ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది.

# కాళ్లపై నిలబడి.. దారుణంగా కొట్టి..

మొదటి పేజీ తరువాయి

షాపూర్‌నగర్ ఎన్‌ఎల్‌బీనగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో లక్ష్మి అనే మహిళ ఆరేళ్లుగా ఆయాగా పనిచేస్తోంది. ఆరు నెలల క్రితం ఒడిశా నుంచి వచ్చిన కలియో, సంతోషి దంపతులు స్కూల్ కాపలాదారులుగా పనిచేస్తున్నారు. వారి నాలుగేళ్ల పాపను అదే పాఠశాలలో నర్సరీ చదివిస్తున్నారు. ఇటీవల ఆయాకు, పాప తండ్రికి గొడవ జరిగింది. దీన్ని మనసులో పెట్టుకున్న ఆమె శనివారం ఉదయం చిన్నారిని పాఠశాల ప్రాంగణంలోకి తీసుకెళ్లి పాశవికంగా దాడి చేసింది. ఈ దారుణాన్ని స్కూల్ పక్కనున్న భవనం పైనుంచి ఓ యువకుడు వీడియో తీశాడు. అది సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పోలీసుల దృష్టికి వచ్చింది. వెంటనే చిన్నారి ఇంటికి వెళ్లి ఆరా తీశారు. వారి సాయంతో తల్లిదండ్రులు పాపను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ ఆసుపత్రికి వెళ్లి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయాను పోలీసులు అరెస్టు చేశారు. ఆమెతోపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# కోల్ ఇండియా పురుషుల కబడ్డీ పోటీల ముగింపు..



## వేడుకలకు హాజరైన సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్,

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,**కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు గత 3 రోజులపాటు అనగా 28 నుండి నవంబర్ 30 వరకు నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమాని కి ముఖ్య అతిధి గా సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, హాజరై విజేత టిమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు.

ఈ సంధర్భముగా సింగరేణి ఛైర్మన్ , మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ విజయవంతంగా నిర్వహించు కోవటం చాలా సంతోషం అని గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీలలో 08 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కబడ్డీ జట్టు క్రీడాకారులు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు అందరూ అద్భుతమైన క్రీడాస్ఫూర్తితో పాల్గొన్నారు అని, క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. కోల్ ఇండియా అనుబంధ సంస్థలు క్రీడకారులను ఎంతగానో పోత్సహిస్తూ దేశ వ్యాప్తముగా ఆటల పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నదని, క్రీడలలో పాల్గొనటం వలన శరీరకముగా గానే కాకుండా మానసికం గా కూడా చాలా దృఢంగా ఉంటారని తెలుపుతూ పోటీలలో గెలుపొందిన డబల్యూసిఎల్, సింగరేణి ఎస్ఈసిఎల్ క్రీడాకారులను అభినందించారు.కబడ్డీ పోటీలలో డబల్యూసిఎల్ విజేతగా నిలువగా, సింగరేణి సంస్థ టీం మొదటి రన్నర్ గా ఎస్ఈసింఎల్ రెండవ రన్నర్ గా నిలిచిన టీంలకు సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ట్రోఫీలను అందజేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. పోరాడి ఓడిన జట్లు భాధపడకుండా, క్రీడా స్పూర్తితో మరింత పట్టుదలతో కృషి చేసి వచ్చే ఏడాది ట్రోఫీ ని గెలవాలని కోరారు. మూడవ రోజు మ్యాచ్ వివరాలు మొదటి సెమీ ఫైనల్ : డబల్యూసిఎల్(43) వీఎస్ ఎన్‌సిఎల్(14) పోటీపడగా డబల్యూసిఎల్ 43 పాయింట్స్ తో గెలుపొందినది.రెండవ సెమీ ఫైనల్ : సింగరేణి (49) వీఎస్ ఎస్ ఈ సి ప ఎల్(47) పోటీపడగా సింగరేణి 49 పాయింట్స్ తో గెలుపొందినది.

ఫైనల్ : డబల్యూసిఎల్(44) వీఎస్ సింగరేణి( 25) పోటీపడగా డబల్యూసిఎల్ 44 పాయింట్స్ తో విజేతగా నిలిచినది.

బహుమతుల ప్రధానం అనంతరం ఒలంపిక్ పతాకాన్ని అవనతం చేసి, కబడ్డీ పోటీల కార్యక్రమాన్ని ముగించారు.జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన జరిగిన ఈ కబడ్డీ ఆటల పోటీలలో ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, తో పాటు డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ, ఎం)ఎం. తిరుమల రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి. త్యాగరాజన్, సిఎంఓఏఐ బిఈసి జాయింట్ సెక్రటరీ రాజ గోపాల్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహా రావు, జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం ( ఫైనాన్స్) ఎం. సుబ్బారావు, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్య నారాయణ రాజు, ఏజిఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు,వై.వి.ఎల్.వరప్రసాద్,బి.శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ మేనేజర్ కే.సునీల్ కుమార్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్%ఉ%పిసి, ఈ%ఉ%ఎం, సివిల్ శాఖల సిబ్బంధి, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలు..

- భద్రాచలం విద్యార్థిని సిద్ధ ఊర్వికకు ప్రథమ బహుమతి..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),**భద్రాచలం విశ్వ హిందూ పరిషత్ ( వి హెచ్ పి) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో (శిశు స్థాయి) భద్రాచలం తరపున పాల్గొన్న బాలిక సిద్ధ ఊర్విక ప్రథమ బహుమతిని గెలుచుకుని భద్రాచలం ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టింది. ఈ సందర్భంగా, బాలిక సాధించిన అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ విశ్వ హిందూ పరిషత్ భద్రాచలం ప్రఖండ కార్యకర్తలు ఒక ప్రకటన విడుదల చేశారు, "సిద్ధ ఊర్విక ఈ గొప్ప విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతం. ఇది ఆమె ప్రతిభకు, పట్టుదలకు నిదర్శనం. భగవద్గీతలోని శ్లోకాలను కంఠస్థం చేసి రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం మాకు ఎంతో గర్వకారణం" అని తెలిపారు.

విజయాన్ని సాధించిన సిద్ధ ఊర్వికకు, ఆమెను ప్రోత్సహించిన తల్లిదండ్రులు శ్రీరామచంద్రమూర్తికి వీహెచ్‌పీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ముమ్మందు కూడా సిద్ధ ఊర్విక ఇలాంటి విజయాలు సాధించాలని, వేదాలను, ధర్మాన్ని నిలబెట్టే విధంగా ఉన్నతంగా ఎదగాలని విశ్వ హిందూ పరిషత్ ఆకాంక్షించింది.

# స్థానిక ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన సర్పంచులను గెలిపించండి

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు
- చంద్ర నరేంద్ర కుమార్



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్తు హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం జూలూరుపాడు స్థానిక %వీఎ=% ఫంక్షన్ హాల్ లో బెజవాడ సీతయ్య అధ్యక్షతన జరిగిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కలిసి వచ్చే పార్టీలతో సిపిఐ పొత్తులు కొనసాగించి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన అన్నారు రాష్ట్రంలో దేశంలో కమ్యూనిస్టుల పాత్ర చాలా ప్రధానమని కమ్యూనిస్టు నాయకులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. జూలూరుపాడు మండలంలో 24 పంచాయతీల్లో సిపిఐ కలిసొచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, ఎల్లంకి మధు సిరిపురం వెంకటేశ్వర్లు, పొన్నకంటి వెంకటేశ్వర్లు, గుండె పిన్ని మధు తూము కోటయ్య,వల్ల మల్ల సామేలు, గార్లపాటి వీరభద్రం పాలేపు ప్రభాకర్ భూక్య శంకర్ ఉదారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# నాటినుండి నేటి వరకు స్వచ్ఛంద సేవ ఆయన పరమావధి..!

నాటు రాయి అనూషను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆదరించండి...!!



**సీకే న్యూస్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్షన్ నోటిఫికేషన్ లో భాగంగా నరసింహాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాటు రాయి అనూషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాము.ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎంతోమంది నాయకుల ఎన్నో పార్టీలు మారిన తనను చిన్నచూపు చూసిన అలాంటి అవమానాలను తట్టుకొని కాంగ్రెస్ జెండాను తన భుజస్కందాల మీద మోస్తూ నరసింహాపురం గ్రామంలో వాళ్లు చిన్నతనం నుంచి ఎదురుకుంటున్న సమస్యను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమాచారాన్ని గ్రామ సమస్యను వివరించడంలో ప్రముఖ పాత్ర వహించాడు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మేడంతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి తన స్వచ్చంద సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్నారు. అంతేకాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ తనకు తోచిన సహాయం చేస్తూ ఇప్పటివరకు ఏపదవులను ఆశించకుండా కాంగ్రెస్ పార్టీని నమ్మి కన్న తల్లికి కన్న బిడ్డలు ఎలానో కాంగ్రెస్ పార్టీ అలా అంటూ ఒక స్వచ్ఛంద సేవా సంస్థలు పెట్టి బీదవారికి అలాగే కుటుంబ పరిస్థితుల ప్రభావం వల్ల జీవనం సాగించలేని వారికి స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా తమ సేవలను అందిస్తూ అలాగే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ అందరి హృదయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ఒకే ఒక్క యువ నాయకుడు నాటురాయి వెంకట్రావు ఈ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం పెట్టి తన భార్య నాటు రాయి అనూషను వార్డ్ మెంబర్ గా బలపరచడం జరిగింది కనుక మీ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించి బలపరిచి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థన.

# స్వతంత్ర అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మద్దతు...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల పోటీలలో స్వతంత్ర అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ మద్దతు ఇవ్వడం జరిగింది.

అందులో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకుడు కట్ట వెంకటేశ్వర్లు ప్రొద్దుటూరు ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్రమంలో ఆయనకు మద్దతు ఇవ్వటం జరిగింది.

అలాగే చింతకాని మండలం రాఘవపురం గ్రామంలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా కాంపల్లి కోటమ్మ కి మద్దతు తెలపటం జరిగింది.

అలాగే పలు గ్రామాల్లో సర్పంచ్ మరియు వార్డు నెంబర్లకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల, గ్రామ నాయకులు పగిడిపల్లి రవీంద్ర, చిర్రా ఉపేందర్, చాట్ల రాజేష్, వేల్పుల హరికృష్ణ, కుక్కల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ అభ్యర్థి గా7వవార్డుగా ఏకగ్రీవం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగు బండి వెంకటనారాయణ రేపల్లెవాడ గ్రామ పంచాయతీ ఎలక్షన్లో ఏడవ వార్డుకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు వారికి మీ తేలుకుంట్ల ధనుంజయరావు ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వాసవి క్లబ్ సాయి తదితరులు శుభాకాంక్షలు తెలియజేసినారు

# పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షుడుగా కె.ఆనందబాబు వరుసగా ఐదవసారి ఎన్నిక
- కార్యదర్శిగా జయమ్మ



**పలమనేరు నవంబర్ 30 సి కె న్యూస్:**పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓస్ సంఘం ఎన్నికలు ఆదివారం పలమనేరు ఎన్జీఓ హోంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో కె. ఆనందబాబు, మండల ప్రజా పరిషత్ బైరెడిపల్లెలో పరిపాలనాధికారిగా పనిచేస్తూ, వరుసగా 5వసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కార్యదర్శిగా పిహెచ్‌సి%-%పతికొండలో హెల్త్ సూపర్వైజర్ ఎం. జయమ్మ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా పంచాయతీ కార్యదర్శి బి.ఎస్. మోహనరాం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్. సురేష్, సెరికల్చర్ సీనియర్ అసిస్టెంట్ ఎన్. ప్రభాకర్, సబ్ ట్రెజరీ జూనియర్ అకౌంటెంట్ ఆర్. రాజ శేఖర్ ఎన్నికయ్యారు.

మహిళా ఉపాధ్యక్షురాలిగా పిహెచ్‌సి-కొలమాసనపల్లి లో ఏఎన్ఎం-ఎంపీహెచ్‌డబ్ల్యూఈ నాగేశ్వరమ్మ ఎన్నికయ్యారు. కోశాధికారి గా ఇరిగేషన్ సబ్‌డివిజన్ లో ఎటీవో పి. శ్రీనివాసులు ఎంపికయ్యారు.

సంయుక్త కార్యదర్శులుగా పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్. హరి, వార్డ్ అడ్మిన్ సెక్రటరీ ఆర్. జలంధర్ నాయుడు, వి.కోట ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి. జ్ఞానేశ్వర్ ఎన్నికయ్యారు. మహిళా సంయుక్త కార్యదర్శిగా గంగవరం-2లో ఏఎన్ఎం ఎన్. ఎన్ వల్లెమ్మ ఎన్నికయ్యారు.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా

వెల్ఫర్ సహాయకుకు పి. రమణ (కుర్మాయి-పలమనేరు), పీడీవో టి. సురేష్ బాబ (తీర్థం-బైరెడిపల్లి),సీనియర్ అసిస్టెంట్ కె. వినయ్ కుమార్ (ఎంపిపి-వి.కొట),పీడీవో వర్ధని రాజు (గంగవరం),పంచాయతీ సెక్రటరీ ఈ. గణేశ్ (పెద్దచల్లారి గుంట పి.ఎస్-బైరెడిపల్లి),వెల్ఫర్ అసిస్టెంట్ ఎ. చిన్నప్పయ్య (కల్లుపల్లి-గంగవరం మండలం),, ఎంపిహెచెస్ జి. మధు (పిహెచ్‌సి-కొలమాసనపల్లి), టైపిస్ట్ పీ. పురుషోత్తం(పిఆర్ఐ-ఎస్‌డీ-పలమనేరు),విలేజ్ సర్వేయర్ పీ. వెంకట్రమణ (బోయచిన్నాగనపల్లి-వి.కోట)

ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మహిళా ఉద్యోగుల సమస్యల కోసం ప్రత్యేక మహిళా మహిళా విభాగం ఏర్పాటు:

మహిళా విభాగం చైర్‌పర్సన్‌గా పిహెచ్‌సి-బైరెడిపల్లెలో ఎంపీహెచ్‌ఏ గా పనిచేస్తున్న ఎన్. జయ ప్రభావతి ఎన్నికయ్యారు. కో-చైర్‌పర్సన్‌గా ఎంపిపి-పలమనేరు లో టైపిస్ట్ ఏ.సి. ఉషారాణి, వైస్-చైర్‌పర్సన్‌గా పశుపత్తూరు-గంగవరం పరిధిలో ఏఎన్ఎం, ఏ. విజయలక్ష్మి,

మరియు ఆర్ఎస్‌కే-కలగటూరులోని ఏహెచ్ఏ కె. దేవనాయకి .

కన్వీనర్‌గా గంగవరం-3లో ఏఎన్ఎం, కె. సుజాత ఎన్నికయ్యారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి

జిల్లా సైనిక సంక్షేమ అధికారి మరియు జిల్లా సంఘం అధ్యక్షులు కె.వి. రాఘవులు, జిల్లా కార్యదర్శి కె. రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతియాదవ్ స్వయంగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

పుంగనూరు ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీఖాన్ ఎన్నికల అధికారి గా, సహాయ ఎన్నికల అధికారి సురేష్ బాబు వ్యవహరించారు.

గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరై సంఘానికి తమ మద్దతును ప్రకటించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల సాధనకే కొత్త కార్యవర్గం కట్టుబడి ఉందని అధ్యక్షుడు ఆనందబాబు తెలిపారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని కోడిపుంజుల వాగు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, ఆ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల అవసరాల నిమిత్తం కొత్త బ్యాంకు అకౌంట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఆయా బ్యాంకులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేసేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# చేగుంట పట్టణ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, డిష్ రమ్యరాజు



**నవంబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న ప్రక్రియలో భాగంగా,
ఆదివారం నాడు సర్పంచ్ రిజర్వేషన్లలో బిసి మహిళా రిజర్వ్ స్థానం కావడంతో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చేగుంట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డిష్ రాజు, సతీమణి దుంపల డిష్ రమ్యరాజ్ ఆదివారం నాడు
నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా, రమ్య రాజు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో చేగుంట అభివృద్ధి చెందాలి అంటే ఎంతో కష్టపడే వ్యక్తి కావాలి కాబట్టి, నన్ను గెలిపిస్తే ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరి మాటను విని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాను, సమాజ సేవకురాలుగా ప్రజలతో మమేకమై నీతి నిజాయితీతో సత్యంగా అభివృద్ధి చేస్తాను, చేగుంట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని,
గ్రామాభివృద్ధికి నిరంతరం సేవలు అందిస్తానని రమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు మరియు మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు అలీ, ఆరిఫ్, అన్నం రవి, సంపత్, యాదగిరి, శ్రీను, దశరథ,
బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# సాక్షి విలేఖరి జహంగీర్ ని పరామర్శించిన టి జె యు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మోత్కూర్ సాక్షి విలేఖరి, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఎలిమినేటి జహంగీర్ తండ్రి గారైన ఎలిమినేటి రామస్వామి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ ఆదివారం రోజున వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

వారితోపాటు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,జిల్లా ఉపాద్యాక్షులు గుర్రం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధికి తోడ్పాటునివ్వండి

- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ను కలసిన పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్

**పుట్టపర్తి, నవంబర్ 30, సి కే న్యూస్** :విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ను పుట్టపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. మార్కెట్ యార్డులలో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది. అలాగే ఈ మధ్యనే జరిగిన మార్కెట్ కమిటీ సమావేశంలో మార్కెట్ అభివృద్ధి పనులపై తీసుకున్న నిర్ణయాలను వివరించి రిజల్యూషన్ పత్రాలను అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీలైనంత త్వరగా మార్కెటింగ్ కమిషనర్ తో అనుమతులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో మార్కెట్ కమిటీలను నిర్వీర్యం చేశారని వాటిని రైతుల అనుసంధాన కార్యక్రమాలలో మార్కెట్ కమిటీలను బలపరచ వలసిందిగా కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూల శివప్రసాద్, జనసేన నాయకులు ముత్యాల కరుణాకర్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# చెమట చుక్కలకు తర్ఫీదుపై అవగాహనా సదస్సు...

**ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి సిఎండి బలరాం నాయక్...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్ ఆదేశానుసారం ఆదివారం న ఆర్.సి.ఓ.ఎ క్లబ్, రుద్రంపూర్ నందు చెమట చుక్కలకు తర్ఫీదుపై అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ . ఎన్.బలరాం ఐఆర్ఎస్ విచ్చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ%డ%ఎం) ఎం. తిరుమల రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఉత్తర్వుల మేరకు మొదటి సరిగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చేతుల మీదగా సింగరేణి సంస్థ లో ప్రారంభించబడినది మన సింగరేణి సంస్థ నందు పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలకు సమీప యువతకు చెమట చుక్కలకు తర్ఫీదుదేశ విదేశాలలో విద్యా ఉపాధి అవకాశాలపై అవగాహనా సదస్సు కార్యక్రమము ను ప్రారంభిస్తున్నామని, చెమట చుక్కలకు తర్ఫీదు అనేది సింగరేణి సంస్థ తమ ఉద్యోగుల పిల్లలు స్థానిక యువత కోసం ప్రారంభించిన ఒక వినూత్న పథకం. ఈ పథకం దేశం విదేశాలలో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పేరు చెమట చుక్కల శ్రమను సూచిస్తుంది, ఇది సింగరేణి కార్మికుల శ్రమకు ప్రతిరూపంగా నిలుస్తుందని దీని ముఖ్య లక్ష్యం యువతకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం అని సింగరేణి ఉద్యోగుల పిల్లలు సింగరేణి ప్రాంతంలోని స్థానిక యువత కు ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి విస్తరించి ఉన్న ప్రాంతాల వారికీ అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ పథకం జనవరి 05 2025లో ఈ పథకాన్ని ఈ పథకాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట సింగరేణి యాజమాన్యం ఈ పథకానికి రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నా కార్యక్రమం సంస్థ చైర్మన్ చేతుల మీదుగా సింగరేణిలో మొదటిగా కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు జిఎం (పర్సనల్ ) జి.వి కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ%డ%ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక.




అధ్యక్షులుగా తౌడోజు బిక్షమయ్య

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),నవంబర్ 30.** టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షునిగా తౌడోజు బిక్షమయ్యను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నుకొని, ప్రధాన కార్యదర్శిగా నోముల భాస్కరాచారి, గత కార్యవర్గ కమిటీని కొనసాగించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి విశ్వబ్రాహ్మణులు...ధర్మపురి వీర బ్రహ్మచారి, చంద్రగిరి రాధాకృష్ణ, కట్టుకోజ్వాల సురేష్ , చిలకమ్రి రామకృష్ణ, అన్నవరపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి బ్రహ్మచారి, ఉరిమెల్ల యాదాచారి, ఆకారపు స్వప్న, గుంతోజు కృష్ణ, వజ్రాల పరిపూర్ణ చారి, మోత్కూరి రామాచారి, గజ్జల రామ్మోహన్ చారి, వెనగంటి రవీందర్, బౌరోజు బిక్షమయ్య, పంతంగి శ్రీను,నోముల భానుచందర్ ,పర్వతపు ఉపేంద్ర చారి ,గజ్జల శ్రీరామ్మూర్తి తోడోజు వెంకన్న,రాపాక జగన్, గజ్జల శంకరాచారి, మోత్కూరి సతీష్, ఉరిమెళ్ళ భరత్, రాపాక వాసు,ఉరిమెళ్ళ భరత్, చిలకమ్రి రామ్ బ్రహ్మచారి, శంకరాచారి, హయగ్రీవ చారి, అక్కినపల్లి యాకంబ్రచారి, రాపాక వాసు, గద్దోజు రమేష్, కాగితాల వెంకటరమణ, వీరాచారి, బ్రహ్మయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# పెంచలయ్య హత్య కేసులో అరవ కామాక్షి అరెస్ట్





**నెల్లూరు, సి కే న్యూస్ నవంబర్ 30:** సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు లోకి వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు అరవ కామాక్షిని అరెస్టు చేశామని, గంజాయి కేసు కూడా ఆమె పై ఉందని తెలిపారు. హత్య జరిగిన తర్వాత కామాక్షి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. కామాక్షి ఇంట్లో 25 కేజీల గంజాయితో పాటు కొన్ని కీలక డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నారు. కామాక్షికి నేరచరిత్ర ఉందని తమ దర్యాప్తులో తేలిందని చెప్పుకొచ్చారు డీఎస్పీ శ్రీనివాసరావు. సింహపురిలో మరో లేడీ డాన్ వ్యవహారం బయటపడింది. ఆమె నేర సామ్రాజ్యానికి వైఎస్సార్సీపీ అండ ఉన్నట్లు చెబుతున్నారు. ఆమె అరాచకాలను సీపీఎం నాయకుడు పెంచలయ్య ప్రశ్నిస్తూ ప్రజలకు అవగాహన కల్పించేవారు. శుక్రవారం ఆయన హత్యకు గురయ్యారు. పెంచలయ్య హత్యకు అరవ కామాక్షమ్మ ముఠాయే కారణమని ఇప్పటికే పోలీసులు గుర్తించారు. నెల్లూరు జిల్లాలో లేడీ డాన్ నిడిగుంట అరుణ వ్యవహారం మరవకముందే అరవ కామాక్షమ్మ నేర సామ్రాజ్యం వెలుగు లోకి వచ్చింది. సంప్రదాయబద్ధంగా కనిపించే ఈమె వైఎస్సార్సీపీ నాయకుల అండతో డాన్‌గా ఎదిగినట్లు చెబుతున్నారు. పదుల సంఖ్యలో ప్రత్యేక ముఠాలు ఏర్పాటు చేసుకుని గంజాయి విక్రయాలు సాగిస్తూ ప్రశ్నించిన వారి పై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. నగర శివారులో శుక్రవారం సీపీఎం నాయకుడు పెంచలయ్య హత్యలో కామాక్షమ్మ ముఠాయే కారణమని ఇప్పటికే పోలీసులు గుర్తించారు. ఆమెతో పాటు, ఆమె ముఠా పై ఇప్పటికే హత్యాయత్నం, గంజాయి విక్రయాలు, రైల్వే ఆస్తుల చోరీ కేసులు, సస్పెక్ట్ షీట్లు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

యువకులను చేరదీసి గంజాయి విక్రయాలు: నెల్లూరు లోని బోడిగాడితోటలో కామాక్షమ్మ నివాసం. ఆమె భర్త డ్రైవరుగా పని చేస్తున్నాడు. వైఎస్సార్సీపీలో ఉన్న ఆమెకు, ఆ పార్టీకి చెందిన దళిత సంఘం నాయకుడు పాలకీర్తి రవి సహకారం ఉన్నట్లు సమాచారం. ఓ మాజీ ఎంపీకి అనుచరురాలైన ఆమె గంజాయి క్రయవిక్రయాలతో డాన్ గా ఎదిగినట్లు తెలిసింది. యువతకు, విద్యార్థులకు గంజాయి విక్రయించడాన్ని వృత్తిగా మార్చుకుందని నవాబుపేట పోలీసు స్టేషన్‌లో ఆమె పై సస్పెక్ట్ షీట్, ఇతర కేసులు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. కామాక్షమ్మ సోదరుడు జేమ్స్ పై నవాబుపేట తదితర పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. వారికి హౌసింగ్ బోర్డు కాలనీ లోని ఆర్‌డీటీ కాలనీలో ఇల్లు ఇవ్వడంతో మకాం అక్కడికి మార్చినట్లు తెలిసింది. పాత ఇనుము, చిత్తు కాగితాలను సేకరించే దుకాణం నిర్వహిస్తున్న ఆమె చిత్తు కాగితాలు ఏరుకునే యువకులు, ఆకతాయిలను చేరదీసి వారితో గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం.

హత్యలో 14 మంది ప్రమేయం: సీపీఎం నాయకుడు పెంచలయ్య గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ విషయంలో కామాక్షమ్మ ముఠాను వారించడంతో పాటు స్థానిక దేవాలయంలో పెంచలయ్య పెత్తనం పెరగడాన్ని ఆమె తట్టుకోలేకపోయింది. ఈ కారణంగానే తన అనుచరులతో హత్య చేయించిందని పోలీసులు గుర్తించారు. పెంచలయ్య హత్యలో 14 మంది ప్రమేయం ఉందని పోలీసులు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. ప్రధాన నిందితురాలు, లేడీ డాన్ కామాక్షమ్మ, ఆమె భర్త జోసెఫ్‌తో పాటు సోదరులు జేమ్స్, కార్తిక్‌లు, ఆమె చెల్లెలి భర్త ప్రమేయం కూడా ఈ కేసులో ఉన్నట్లు సమాచారం. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జేమ్స్‌ను డిశ్చార్జి అనంతరం అరెస్టు చేయనున్నారు. కామాక్షమ్మను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కామాక్షమ్మ పై పోలీసులకు ఫిర్యాదు చేయడమే పెంచలయ్య హత్యకు కారణమని స్థానికులు, అతడి బంధులులు చెబుతున్నారు. కామాక్షమ్మ లేడీడాన్‌లా ఎదగడానికి పోలీసులే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్‌డీటీ కాలనీ నేరాలకు కేంద్రంగా మారిందని ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి సమాచారం నిందితులకు చేరవేస్తుంటారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# గుంతల రోడ్లకు కొత్త పరిష్కారం..
# రోటి తినేలోగానే రోడ్ల మరమ్మతులు పూర్తి!



ఏపీలో రోడ్ల మరమ్మతులకు కొత్త టెక్నాలజీని వాడుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఈ కొత్త సాంకేతికత వల్ల మంచి ఫలితాలు వచ్చినట్లు చెబుతున్నారు. దీంతో రాష్ట్రంలో సమస్యగా మారిన రోడ్ల గుంతలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని అంటున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి చాలావరకు రోడ్లు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రోడ్ల మరమ్మతులను పూర్తి చేయాలని ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వచ్చింది. గత ఏడాది రోడ్ల మరమ్మతులకు దాదాపు 800 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చించింది. దీంతో కొన్ని రోడ్లు బాగుపడ్డాయని ప్రజలు ఉపిరిపీల్చుకోగానే మళ్లీ వర్షాకాలం రావడం, యథావిధిగా రోడ్లు గుంతలు పడటంతో కష్టాలు మొదటికి వస్తున్నాయి. దీంతో రోడ్ల గుంతలకు శాశ్వత పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. గుంతల రహదారుల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు సరిగా లేకపోవడం వల్ల వాహనాలు తరచూ అదుపు తప్పడం, ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారింది. దీంతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరెందరో గాయపడుతున్నారు. దీంతో కలవరం చెందిన కేంద్ర రహదారి పరిశోధన సంస్థ (సీఆర్ఆర్ఐ) సీనియర్ ముఖ్య శాస్త్రవేత్త సతీష్ పాండే కొత్త టెక్నాలజీతో రోడ్ల గుంతలు పూడ్చే పద్ధతిని కనుగొన్నారు. దీనివల్ల రోడ్లపై గుంతలను నిమషాల్లోనే పూర్తి చేయొచ్చు. ఈ విధానం వల్ల త్వరగా పాడేయ్యే అవకాశం కూడా ఉండదని అంటున్నారు. ఎకోఫిక్స్ పేరుతో తీసుకువచ్చిన ఈ కొత్త టెక్నాలజీతో రోటి తినేలోగా రోడ్డు మరమ్మతులు పూర్తి చేయొచ్చని శాస్త్రవేత్త సతీష్ పాండే చెప్పారు.

ఉక్కు వ్యర్థాలను ప్రాసెస్ చేసి తయారు చేసే ఎకోఫిక్స్ తో రోడ్లు ధ్రుడంగా తయారయ్యే అవకాశం ఉందంటున్నారు. స్టీల్ ప్లాంట్లలో వచ్చే వ్యర్థాలను ఉపయోగించి వెంటనే వాడగలిగే విధంగా ఈ ఎకోఫిక్స్‌ను డాక్టర్ సతీష్ పాండే తయారు చేశారు. ఉక్కు వ్యర్థాలను ప్రాసెస్ చేసి, వాటికి ఓ ప్రత్యేక పాలిమరిక్ బైండర్లు కలుపుతారు. దాంతో అది బాగా రోడ్డుకు అతుక్కుని, నీటిని తట్టుకుని, దీర్ఘ కాలం వరకు మన్నుతుంది. దీనికి అయ్యే ఖర్చు 10 నుంచి 20 శాతం తక్కువ, మన్నిక ఎక్కువని శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ పాండే వివరించారు. కర్ణాటకలోని 141వ నంబరు రాష్ట్ర రహదారిపై గుంతలను ఎకోఫిక్స్‌తో విజయవంతంగా పూడ్చి చూపించారు.

గుంతల్లో నీళ్లు తీయకుండానే రోడ్డుకు మరమ్మతులు చేసి వెంటనే ట్రాఫిక్ పునరుద్ధరించడంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎస్ఐఆర్–సీఆర్ఆర్ఐతో ఒప్పందం కుదుర్చుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఒకే రోజు 3,400 గుంతల్ని ఈ విధానంతో పూడ్చారు. ఇప్పటికే ఈ విధానాన్ని రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా చూపించారు. ఏపీలో ఆర్అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో రాజధాని అమరావతి ప్రాంతంలో గుంతలను ఎకోఫిక్స్ తో పూడ్చిచూపించారు. ఈ క్రమంలో విశాఖ స్టీల్ ప్లాంటులో ఉన్న దాదాపు 20 నుంచి 30 టన్నుల వ్యర్థాలను దీనికి ఇచ్చేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# భోగాపురం విమానాశ్రయం సిద్ధం.. ప్రారంభం ఎప్పుడంటే?


విశాఖ సమీపంలో నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ నెలాఖరులోగా టెస్ట్ ఫ్లైట్ కు సిద్ధమయ్యేలా పూర్తి చేస్తున్నారు. ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయం నిర్మాణాలు పూర్తికావాల్సివుంది. అయితే ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణ, కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ఎయిర్ పోర్టు పనులు పరుగులు తీస్తున్నాయి. గడువు ముందే పనులు పూర్తి చేయాలని పట్టుదల ప్రదర్శిస్తుండటంతో డిసెంబరు నెలాఖరు నాటికి విమానాశ్రయ నిర్మాణం కొలిక్కి వచ్చే పరిస్థితి ఉందని అంటున్నారు. ప్రస్తుతం విమానాశ్రయ పనులు 92 శాతం మేర పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు ప్రతి 15 రోజులకు ఒకసారి భోగాపురం వస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా జూన్ లో విమానాశ్రయాన్ని ప్రారంభించాలని, అప్పటి నుంచి భోగాపురం విమానాశ్రయానికి విమానాలు రాకపోకలకు వీలుగా విమానయాన సంస్థలతో చర్చలు కూడా మొదలుపెట్టారని అంటున్నారు. విశాఖలో ఈ నెలలో జరిగిన పెట్టుబడుల సదస్సులో అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో టూరిజం, హెూటల్స్ రంగాలకు సంబంధించిన చాలా సంస్థలు ముందుకు వచ్చాయి. దీంతో ప్రస్తుతం ఉత్సాహంతో పనులు జరుగుతున్నాయి. మిగిలిన 8 శాతం పనులు పూర్తి చేసి టెస్ట్ రైడ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. విభజన హామీల్లో భాగంగా ఏపీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కేంద్రం మంజూరు చేసింది. దీనిని ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయాలని 2014–19 మధ్య కాలంలోనే సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం రక్షణ శాఖ పరిధిలో నడుస్తోంది. దీంతో ప్రయాణికుల కోసం భోగాపురంలో విమానాశ్రయం నిర్మించాలని 2019 ఫిబ్రవరిలో చంద్రబాబు ముఖ్యమంత్రి హెూదాలో శంకుస్థాపన



చేశారు. పనులు ప్రారంభమైన కొద్దినెలలకే ఆయన పదవీకాలం పూర్తయింది. దీంతో కొన్నాళ్లు విమానాశ్రయం నిర్మాణం నిలిచిపోయింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం.. భోగాపురం విమానాశ్రయ నిర్మాణ ప్రతిపాదనను కొద్ది మార్పులతో 2023లో తిరిగి ప్రారంభించింది. 2023 మేలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేయగా, 2024 మేలో జరిగిన ఎన్నికల్లో ఆయన ప్రభుత్వం దిగిపోయింది. దీంతో 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రత్యేక శ్రద్ధతో తిరిగి పనులు ప్రారంభించారు. గత 15 నెలల నుంచి పనులు చకచకా జరుగుతుండటం, కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహననాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడంతో భోగాపురం నులు తిరిగి ఊపందుకున్నాయి. అదేసమయంలో కాంట్రాక్టు సంస్థ జీఎంఆర్ అధినేత మల్లికార్జున రావు కూడా ఇదే ప్రాంతీయుడు కావడంతో ఆ సంస్థ కూడా విమానాశ్రయ నిర్మాణంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. కాగా, ఈ విమానాశ్రయానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఈ విమానాశ్రయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యంత పొడవైన రన్ వేను నిర్మిస్తున్నారు. మొత్తం 3.8 కిలోమీటర్ల పొడవైన రన్ వే దాదాపు 99 శాతం పూర్తయింది. అదేవిధంగా ట్యాక్సీ వే 98 శాతం, టెర్మినల్ 90 శాతం, ఏసీటీ టవర్ 72 శాతం పూర్తయ్యాయి.

# నేను సింగిల్..ఇది నా చాయిస్!

ఐయామ్? సింగిల్..ఈ మధ్య తరచుగా వినిపిస్తోన్న మాట ఇది. ప్రేమ, పెండ్లి వంటి బంధాలు లేనివాళ్లేనా? అంటే కాదు. కానీ, సింగిల్? అనగానే గుర్తొచ్చేది ప్రేమకు నోచుకోని, వయసు అయిపోతున్నా పెండ్లి చేసుకోని వాళ్లే. పైగా వాళ్లు కూడా తమకు గుర్తింపు ఉండాలని ప్రయత్నిస్తుంటారు. రిలేషన్?షిప్?లో ఉన్నవాళ్లు ఎలాగూ వాట్సాప్ స్టేటస్?లు, ఇన్?స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్?లో షార్ట్స్ చేస్తుంటే.. సింగిల్స్? కూడా తమదైన స్టయిల్?లో తమలాంటి ఒంటరి పక్షులను ఉద్దేశిస్తూ కామెంట్లు చేస్తున్నారు. అలాగని సింగిల్స్? అంతా సోషల్ మీడియాలోనే ఉండరు. వాళ్లలో కొందరు పార్ట్?నర్? కోసం వెతికే పనిలో ఉంటారు. హ్యాపెన్ అనే డేటింగ్ యాప్? సర్వేలో తేలింది ఏంటంటే.. భారతీయుల్లో ఉన్న సింగిల్స్?లో 29 శాతం మంది కొన్నిసార్లు ఒంటరిగా ఫీలవుతున్నారట. అయితే 16 శాతం మంది మాత్రం సింగిల్?గా ఉండడానికే ఇష్టపడుతున్నారు. అందుకు కారణం వాళ్ల మీద వాళ్లు ఫోకస్ చేసే స్పేస్ దొరుకుతుంది అని. సెల్ఫ్ కేర్, పర్సనల్ గ్రోత్ అనే ఈ రెండు అంశాల వల్ల కల్చరల్? షిఫ్ట్ సింగిల్?గా ఉండడం ఈ రోజుల్లో అందరికీ సాధ్యం కాదు. అలా ఉన్నవాళ్లను చూసినప్పుడు ఒక్కో జనరేషన్? ఒక్కోలా అనుకుంటారు. జెన్ జెడ్?.. అంటే ప్రస్తుతం 18 నుంచి 25 మధ్య ఉన్న వాళ్లు ఆన్?లైన్?లోనే పెరుగుతున్నారు. పబ్లిక్?తో కంటిన్యూగా ఇంటరాక్ట్? అవుతున్నారు. కంపానియన్?షిప్? లేదా సహవాసం లేకపోవడాన్ని తీవ్రంగా ఫీలవుతారు. సర్వే ప్రకారం 31 శాతం మంది సింగిల్?గా ఉండడం వల్ల ఎమోషనల్?గా ఎంతో ఎఫెక్ట్? అవుతున్నట్లు చెప్పారు.



26 నుంచి 35 ఏండ్ల మధ్య ఉన్న వాళ్లు సింగిల్?హుడ్?ను మరోలా చూస్తారు. మనదేశంలో 25 శాతం మంది సింగిల్?గా ఉన్నందుకు హ్యాపీగా ఫీలవుతున్నారు. కానీ, సరైన సమయం వచ్చినప్పుడు రిలేషన్?షిప్?లోకి ఎంటర్? అవ్వడానికి రెడీగా ఉన్నారు. అలాగే తమకి తాము ప్రాధాన్యత ఇచ్చుకుంటూనే ఇతరులతో కలిసి జీవించేలా లైఫ్?ని బ్యాలెన్స్ చేయడం నేర్చుకుంటున్నారు. కానీ మనస్తత్వాలు మారుతున్నప్పటికీ సొసైటీలో ఎక్స్?పెక్టేషన్స్ ఇంకా అలానే ఉన్నాయి. 21 శాతం మంది సొసైటీ ప్రెజర్ కొంతకాలమే అనుకుంటున్నారు. 38 శాతం మంది ఏజ్, జెండర్, లైఫ్?లో ఏ స్థాయిలో ఉన్నా సరే సొసైటీ ప్రెజర్?కు గురవుతున్నారు. ఇప్పటికీ చాలామంది సింగిల్స్ మాత్రం వీటన్నింటికీ దూరంగా ఉంటూ తమకు నచ్చింది చేసుకుంటూ పోతున్నారు. సెల్ఫ్? అవేర్?నెస్, ఎమోషనల్? క్లారిటీ గురించి మాట్లాడితే.. సింగిల్స్? ఎక్కువగా ప్రేమకే ఓటు వేస్తున్నారు. 22 శాతం మంది డేటింగ్? వల్ల పార్ట్?నర్?ని ఎంచుకోవడం తెలిసిందన్నారు.

24 శాతం మంది డేటింగ్ చేసేటప్పుడు కొన్ని హద్దులు పెట్టుకుంటున్నారు. సింగిల్?గా ఉండేవాళ్లు తమను తాము పూర్తిగా అర్థం చేసుకున్నాకే రిలేషన్?షిప్?లోకి అడుగుపెడుతున్నారు. ఈ సర్వే రిజల్ట్ తర్వాత హ్యాపెన్ యాప్ సీఈఓ, ప్రెసిడెంట్ కరీమా బెన్ మాట్లాడుతూ.. 'ఈరోజుల్లో సింగిల్?గా ఉండడం అనేది వాళ్ల చాయిస్?, కాన్ఫిడెన్స్. అంతేకానీ పరిస్థితుల వల్ల కాదు' అన్నారు. సో దీనిని బట్టి ఈ జనరేషన్? వాళ్ల నిర్ణయాల పట్ల చాలా క్లారిటీగా ఉన్నట్లు తెలుస్తోంది అంటున్నారు ఈ సర్వే గురించి తెలిసినవాళ్లు.

## నేడు అన్ని స్కూళ్లకు సెలవు.. ఆంధ్రప్రదేశ్ లో ఈ జిల్లాల్లో హాలిడే ప్రకటించిన ప్రభుత్వం..!



ఆగస్టు నెల నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఏదో ఒక కారణం వల్ల సెలవులు వస్తూనే ఉన్నాయి. ఆగస్టు నెల మొత్తం పండగల వల్ల సెలవులు రాగా.. సెప్టెంబర్ నెలలో వరదల వల్ల స్కూల్ పిల్లలకు ఎన్నో సెలవులు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ చలి కాలమైన నవంబర్, డిసెంబర్ నెలల్లో కూడా.. దిత్వా తుఫాన్ వల్ల మరిన్ని సెలవులు రానున్నాయి నైరుతి బంగాళాఖాతం నుంచి.. కొనసాగుతున్న దిత్వా తుపాను గడిచిన 6 గంటల్లో..1 గంటకు 10 కిమీ వేగంతో ఉత్తరం వైపుకు కదులుతుందని.. ఇప్పటికే విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ తుఫాను.. కారైకల్ కి 100 కిమీ, పుదుచ్చేరికి 2000 కిమీ, చెన్నైకి 300 కిమీ దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా పలు జిల్లాల్లో ఆదివారం, సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు పడనున్నాయి. ఇందువల్ల కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్.. ప్రకటించడమే కాకుండా స్కూల్లకు కూడా సోమవారం సెలవులు ప్రకటించారు.

ముఖ్యంగా చెన్నైకి అతి దగ్గరైన తిరుపతి జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు పడనున్న కారణంగా.. తిరుపతిలోని అన్ని స్కూళ్లకు ప్రభుత్వం సెలవులు ప్రకటించనుంది. అంతేకాకుండా నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో కూడా స్కూళ్లకు కాలేజీలకు సెలవులు ఉండనున్నాయి. ఈ మూడు జిల్లాలు కూడా చెన్నై అలానే పాండిచ్చేరికి అతి దగ్గర జిల్లాలు కావడంతో.. వీటిపై వరద ఎఫెక్ట్ ఎక్కువగా ఉండనుంది.

ఇక గాలులు కూడా ఎక్కువగా వీచే అవకాశం ఉండడంతో పిల్లల రక్షణ అలానే వారి ఆరోగ్యపట్ల శ్రద్ధ వల్ల.. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## మావోయిస్టుల్లో లొంగిపోయేది ఎందరు? నేటి బంద్ పిలుపు చెబుతున్నదేంటి?



మావోయిస్టు పార్టీ గందరగోళ పరిస్థితుల్లో ఉందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జనవరి 1న సామూహిక లొంగుబాటు ప్రయత్నాలు చేస్తున్న మావోయిస్టు పార్టీ నేతలు.. ఆదివారం ఏజెన్సీ బంద్ కు పిలుపునివ్వడం చర్చనీయాంశం అవుతోంది. మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్కౌంటరుకు నిరసనగా ఆదివారం ఏజెన్సీలో బంద్ పాటించాలని గతంలో మావోయిస్టులు పిలుపునిచ్చారు. అయితే ఈ పిలుపు తర్వాత మావోయిస్టు ఎంఎంసీ కమిటీ నుంచి సామూహిక లొంగుబాటుకు లేఖ విడుదలైంది. ఈ నేపథ్యంలో ఆదివారం బంద్ పిలుపును ఉపసంహరించుకుంటారా? అనే చర్చ జరిగింది. కానీ, మావోయిస్టుల నుంచి అటువంటి ప్రకటన ఏదీ విడుదల కాకపోగా, హిడ్మా ఎన్కౌంటరుగా ప్రతికారంగా దాడులకు తెగబడే అవకాశం ఉందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆంధ్రా–ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీ మనగడే ప్రశ్నార్థకంగా మారింది. వందల మంది మావోయిస్టులు లొంగిపోతున్నారు. మరోవైపు మొండిగా పోరాడుతున్న వారు ఎన్ కౌంటర్లలో హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల కమిటీ తమకు జనవరి 1వ తేదీ వరకు గడువు ఇస్తే, సామూహికంగా లొంగిపోతామని కొద్దిరోజుల క్రితం లేఖ విడుదల చేశాడు. ఒక్కొక్కరు కాకుండా అంతా ఒకేసారి లొంగిపోతామని, అంతవరకు పోలీసు కాల్పులు ఆపాలని కోరారు. అదే సమయంలో తాము కూడా ఎటువంటి కార్యకలాపాలను చేపట్టమని ఆ లేఖలో వెల్లడించారు. ఈ లేఖ వచ్చిన తర్వాత ఏజెన్సీ బంద్ ఉంటుందా? ఉండదా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆదివారం ఏజెన్సీలో బంద్ జరుగుతోంది. దీంతో జనవరి 1న లొంగిపోతామనే ప్రకటన మావోయిస్టు పార్టీ నిర్ణయమా? లేక ఎంఎంసీ కమిటీ నిర్ణయమా? అనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే మావోయిస్టులు దళాల వారీగా లొంగిపోతున్నారు. గత నెలలో మావోయిస్టు కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యులైన మల్లోజుల వేణుగోపాలరావు, తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న వంటి వారు తమ దళాలు, ఆయుధాలతో సహా లొంగిపోయారు. ఈ క్రమంలోనే మావోయిస్టు అగ్రనేత హిడ్మా సైతం లొంగుబాటు ప్రయత్నాల్లో ఉంటూ తన దళాన్ని విజయవాడలో రహస్యంగా దాచినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే హిడ్మా ఎన్కౌంటరు, ఆ తర్వాత ఆయన దళం అరెస్టు జరిగినట్లు చెబుతున్నారు. ఈ పరిణామాల తర్వాత లొంగుబాటు దిశగా ప్రకటనలు చేస్తున్న ఎంఎంసీ కమిటీ.. కూడా తన దళం వరకు సామూహిక లొంగుబాటు ప్రయత్నాలు చేస్తోందా? అన్న చర్చ సాగుతోంది. తాజాగా ఏజెన్సీ బంద్ చూస్తుంటే మావోయిస్టుల్లో ఇంకో వర్గం సాయుధ పోరాటానికి మొగ్గుచూపుతున్నట్లే కనిపిస్తుందని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఏవోబీలో బంద్ కు పిలుపునిచ్చిన మావోయిస్టులకు ఎవరు సారథ్యం వహిస్తున్నారనేదే ఉత్కంఠ రేపుతోంది. చాలాకాలంగా ఏపీ ఏజెన్సీలో మావోయిస్టుల జాడ లేదని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల హిడ్మా ఎన్ కౌంటరుకు ముందే ఛత్తీస్‌గఢ్ నుంచి కొన్ని దళాలు ఇటువైపు వచ్చాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ ఏపీ ఏజెన్సీలో మావోయిస్టులు మాటు వేశారా? అన్న అనుమానాలతో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇక హిడ్మా ఎన్కౌంటరుకు నిరసనగా బంద్ పిలుపునివ్వడం, ప్రతికారదాడులు చేస్తామని పోలీసులకు హెచ్చరించడం చూస్తుంటే ఈ ప్రాంతంలో ఎవరైనా పెద్ద నేత తిష్ట వేశారా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిని బట్టి చూస్తుంటే జనవరి 1న సాయుధ పోరాటం ముగింపు అంటూ ఏం ఉండదని, ఒక వర్గం మాత్రమే లొంగిపోయే పరిస్థితి ఉందని అంటున్నారు. తాజా పరిణామాలతో మావోయిస్టుల భవిష్యత్తు కార్యాచరణ సస్పెన్స్ గా మారిందని అంటున్నారు.

# భూమి... ఆకాశం ఎక్కడ కలుస్తాయో తెలుసా...

భూమి ఎక్కడ అంతమవుతుం ది.. భూమిపై చివరి రోడ్డు ఎక్కడ ఉంది.. ఎక్కడ అంతమవుతుంది.. ఆతరువాత ఏముంటుంది. అనే విషయం తెలుసుకోవాలనే ఆసక్తి అందరికి ఉంటుంది. జియాలజిస్టులు తెలిపిన వివరాల ప్రకారం ఐరోపాలో చివరి రోడ్డు ఉంది.. అక్కడ భూమి.. ఆకాశం రెండూ కలుస్తాయట .. ఇక్కడితో ప్రపంచ రహదారి ముగింపునకు వస్తుంది. ఆ వివరాల్లేంటో చూద్దాం..

ప్రపంచంలోని చివరి రహదారి చిరునామా ఐరోపాలోని జియాలజిస్టులు ఆ రహదారి స్థానాన్ని ఓ దేశంలో ఉందని నిర్దేశించారు..ప్రపంచంలోని చివరి రహదారి చిరునామా ఐరోపాలోని 'E-69 హైవే' అని చెబుతున్నారు జియాలజిస్టులు. ప్రపంచంలోని చివరి రహదారి చిరునామా ఐరోపాలోని 'E-69 హైవే' అని చెబుతున్నారు. ఈ 'E%-69 నార్వేలో ఉంది. ఇది ప్రపంచపు రోడ్డు చివరి అంచు అని తేల్చారు. దీంతో ఈ అరుదైన ప్రాంతాన్ని చూడడానికి చాలా మంది అక్కడకి వెళ్తున్నారు. భూమి చివరి అంచుపై ఒక్కసారి అయినా నడవాలని ఇష్టపడుతున్నారు. ఈ రోడ్డు ముగిసిన చోట భూమి ,... ఆకాశం రెండూ కలుస్తాయి.



### ఉత్తర ధ్రువం వద్ద..

భూమి అంచు ... ఉత్తరార్ధగోళంలో ఉంది. అంటే భూమధ్య రేఖకు ఎగువన ఉంటుంది. నార్వే దేశంలోని 'E-69 రహదారి ఉత్తర ధ్రువం వద్దకు వెళ్తుంది. ఈ రహదారి ఉత్తర ఐరోపాలోని నార్డ్‌కాప్‌ను నార్వేలోని ఓల్డాఫెవోఓర్డ్ గ్రామంతో కలుపుతుంది. ఈ రహదారి పొడవు 129 కిలోమీటర్లు. ఈ మార్గం ఐదు సొరంగాల గుండా వెళ్తుంది. వీటిలో పొడవైన సొరంగం నార్త్‌కేప్. దీని పొడవు 6.9 కిలోమీటర్లు. ఇది సముద్రమట్టానికి 212 మీటర్ల దిగువకు ఉంటుంది. దీనినే చివరి రహదారిగా పిలుస్తున్నారు.

### ఈ నిబంధనలు పాటించాలి..

భూమి చివరి రోడ్డుపై వెళ్లాలంటే కొన్ని నియమాలు, నిబంధనలు పాటించాలి. లేదంటే అనుమతి ఇవ్వరు.. నిబంధనలు పాటించకుంటే ఆ దారిలో వెళ్లేందుకు అనుమతించరు. కాబట్టి 'ఈ-69 హైవే'లో ఒంటరిగా వెళ్లేందుకు అనుమతి లేదు.ఇక్కడ గాలి భయంకరమైన వేగంతో వీస్తుందని భూగర్భ శాస్త్రవేత్తలు తెలిపారు. అంతేకాకుండా చలి కూడా ఓ రేంజ్‌లో ఉంటుందట. వేసవిలో కూడా ఇక్కడ మంచు కురుస్తుందట. అప్పుడు కూడా కాబట్టి చలి ఉంటుంది. ఇక శీతాకాలంలో ఈ రహదారి మంచుతో కప్పబడి ఉంటుంది. రోడ్డు మూసుకుపోయింది. భారీ హిమపాతం, వర్షంతో అప్పుడప్పుడు తుఫానులు. వాతావరణ సూచన ఇక్కడ పని చేయదు. వాతావరణ మార్పుల కారణంగా ఇక్కడ ఒంటరిగా వెళ్లడం నిషేధించబడింది.

చివరి అంచున.. ఈ రోడ్డు వెంట దట్టమైన దేవదారు చెట్లు, రెయిన్ డీర్లు కనిపిస్తుంటాయి. ఈ రోడ్డు డెడ్‌ఎండ్‌కు వెళ్తే చివరకి సముద్రం కనిపిస్తుంది. ఈ- డెడ్‌ఎండ్ దగ్గర ఓ సొరంగం కూడా ఉంది. దాన్ని సముద్రంలో నిర్మించారు. ఇది మెగెరోయా అనే ఐలాండ్‌ని కలుపుతుంది. ఈ డెడ్‌ఎండ్ దగ్గర భూమిలోపల ఒక చర్చి, మ్యూజియం కూడా ఉన్నాయి.

ఒకప్పుడు హైవేపై ఇక్కడికి వచ్చినవారు అక్కడితో తమ ప్రపంచయాత్ర ముగిసిందని భావించేవారు. 'ఇ%--%-69' రహదారి ప్రతి ప్రయాణానికి ఒక అంతం ఉంటుందని చెబుతుంది.

### నిర్మాణానికి 62 ఏళ్లు..

'E-69 హైవేను 1930లో ఐరోపాలోని నార్వేలో నిర్మించాలని శాస్త్రజ్ఞులు ప్రణాళిక రూపొందించారు. అయితే దానిని ఖరారు చేయడానికి మరో నాలుగేళ్లు పట్టింది. అంటే 1934లో రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. ఆశ్చర్యం ఏమిటంటే ఈ రోడ్డు నిర్మాణానికి 62 ఏళ్లు పట్టింది. 1992లో నిర్మాణం పూర్తయింది. అయితే, అనంతం వరకు వెళ్లే ఇలాంటి రోడ్లు ప్రపంచంలో చాలానే ఉన్నాయని భూగర్భ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

కష్టమైన జీవన శైలి..

ఇక్కడ బతకడం చాలా కష్టం. ఇంట్లో ఉన్నా చల్లగానే ఉంటుంది. ఇంట్లో 24 గంటలూ చలి మంట వేసుకుంటారు. బయటకు వస్తే రక్తం గడ్డకట్టేసేలా చలి ఉంటుంది. ఇక్కడ చేపల వ్యాపారమే సాగుతోంది. ఇంకేమీ చెయ్యడానికి వీలుగా ఉండదు. ఆ చేపలు కూడా సముద్రంలో లభిస్తాయి కాబట్టి... వాటిని అమ్ముతారు. మార్కెట్‌లో అవి ఎప్పుడూ ఫ్రెష్‌గానే ఉంటాయి గానీ.. గట్టిగా రాళ్లలా ఉంటాయి. వాటిని ఇంటికి తీసుకెళ్లి వేడి నీటిలో వేస్తే... అప్పుడు మెత్తగా అవుతాయి. అలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు ఇక్కడ ఉంటాయి. అయినా సరే ప్రజలు అలాగే జీవిస్తున్నారు.

### పర్యాటకంగా...

ప్రపంచ పర్యాటకుల్ని ఆహ్వానించడం మొదలుపెట్టారు. దీంతో స్థానికులు ఆదాయం సంపాదించుకునేందుకు వీలవుతోంది. ఈ రోడ్డుపై ఎన్ని కండీషన్లు ఉన్నా... రోజూ చాలా మంది పర్యాటకులు దీన్ని చూసేందుకు వస్తున్నారు. ఎందుకంటే... భూమి ఉత్తర ధ్రువంపై కాలు పెట్టడం అంత ఈజీ కాదు ... కనీసం ఈ రోడ్డు చివరి దాకానైనా వెళ్లి... ఉత్తర ధ్రువం వైపు వెళ్లిన ఫీల్ పొందవచ్చని భావిస్తున్నారు పర్యాటకులు. చలికాలంలో ఇక్కడికి వెళ్లేవారికి ఓ స్పెషాలిటీ ఉంటుంది. వారు అరోరాలను చూడగలరు. సూర్యుడి నుంచి వచ్చే సౌర గాలులు ఆకాశంలో గ్రీన్, పింక్ కలర్స్ లాగా కనిపిస్తాయి. గుంపుగా ప్రజలు వచ్చినప్పుడు మాత్రమే ఈ రోడ్డుపై వెళ్లనిస్తారు. ఇందుకు బలమైన కారణం ఉంది. ఈ రోడ్డు ఉన్న ప్రాంతం మొత్తం మంచు తెరలు కప్పేసి ఉంటాయి. వాహనం నడిపేటప్పుడు రోడ్డు ఎక్కువ దూరం కనిపించదు. ఆ పొగమంచులో దారి తప్పి... ఎటో నడిపితే... ప్రమాదం అంచుల్లోకి వెళ్లినట్లే. పైగా ఈ రోడ్డులో ఐదు సొరంగాలు ఉంటాయి. అలాంటి రోడ్డు ప్రయాణంలో ఒక్కరే ఉంటే కష్టమే కదా... అదే ఎక్కువ మంది ఉంటే... ఆపదలో ఉన్నవారిని మిగతా వారు కాపాడేందుకు వీలవుతుంది. అందుకే ఆ కండీషన్ పెట్టారు. చలికాలంలో మరో కండీషన్ ఉంది. సొంత వాహనాల్లో వెళ్లనివ్వరు. రోజూ రెండు కాన్వాయ్‌లు నడుపుతారు. పర్యాటకులు ఆ కాన్వాయ్‌లలో మాత్రమే వెళ్లేందుకు వీలు ఉంటుంది. ప్రత్యేక సమయంలో వాతావరణం బాగుంటేనే వాటిని నడుపుతారు.

### అద్భుతాలెన్నో..

ఈ హైవేపై ప్రయాణిస్తే.. ప్రకృతికి ఉన్న రకరకాల రూపాలను చూడొచ్చు. దారి పొడవునా కనిపించే మంచు కొండలు తనలోకి తీసుకోడానికి ముందుకు వస్తున్నట్టు అనిపిస్తాయి. రోడ్డు వెంబడి ఎన్నో లోయలు, ఎత్తైన గుట్టలు కనిపిస్తాయి. 'ఇ%--%69' హైవేలో కొన్ని ప్రాంతాల్లో ఒంటరిగా కారు నడపడం నిషిద్ధం. వందల కిలోమీటర్ల పాటు సముద్ర తీరంపైనే ఈ రహదారిపై వెళ్తుంటే పక్కనే ఉన్న చిన్న చిన్న గ్రామాలు సముద్రంలో కలిసిపోతాయేమో అనే అనుభూతి కలుగుతుంది.

# ఎడమవైపు తిరిగి నిద్రిస్తే.. ఆ సమస్యలన్నీ పరార్...!

నిద్రించే భంగిమ కూడా మీ ఆరోగ్యంపై(%ఎముశ్రీష్ట్ర%) ప్రభావం చూపుతుందని మీకు తెలుసా? ముఖ్యంగా ఎడమ వైపున పడుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎడమ వైపునకు తిరిగి పడుకోవడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం, , ,

మన ఆరోగ్యం, శ్రేయస్సు అనేది తగినంత నిద్ర పొందడంపై ఆధారపడి ఉంటుంది. మన శరీరం విశ్రాంతి తీసుకుని రీఛార్జ్ అయ్యేందుకు నిద్ర ముఖ్యం. అయితే కొంతమంది వివిధ రకాలుగా పడుకుంటారు. పడుకునే విధానం ఆధారంగా కూడా.. మన ఆరోగ్యం మీద ప్రభావం ఉంటుంది.



ఎడమ వైపు నిద్రపోతే మంచిది కాదని కుడివైపు నిద్రపోతే మంచిదని పూర్వీకులు వెల్లడించారు. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల గురక తగ్గుతుంది. ఎడమ వైపు తిరిగి పడుకుంటే మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయం, పిండం, మూత్రపిండాలకు అవసరమైన రక్తం అందుతుంది. అయితే మన పూర్వీకులు పెట్టిన నియమాలు, సాంప్రదాయాలు నేటి తరానికి చాదస్తంగా కనిపించవచ్చు.. కానీ ఆ నియమాల్లో శాస్త్రీయ కోణం దాగి ఉందని ఇప్పటికే అనేక విషయాల్లో రుజువైన సంగతి తెలిసిందే. ఇక ఆహారం తినే విషయంలోనే కాదు..శరీరానికి విశ్రాంతినిస్తూ నిద్ర పోయే విషయంలో కూడా మన పెద్దలు కొన్ని నియమాలను పెట్టారు.

తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలని కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలని చెప్పారు.. అంతేకాని.. ఉత్తరం వైపు తలపెట్టి పడుకోకూడదని నియమం పెట్టారు. ఇక కుడివైపు నిద్రపోవడం మంచిది కాదని.. ఎడవైపు మాత్రమే నిద్రపోవాలని కూడా చెప్పారు. భోజనం చేసిన అనంతరం జీర్ణం చెయ్యటానికి జఠరాగ్ని యాక్టివేట్ అవుతుంది. మెదట మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది.

అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది. అందువలన నిద్ర వస్తుంది. తగినంత నిద్ర విశ్రాంతి శరీరానికి మంచిది. ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనం వేయాలి. ఇక రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు. కనీసం రెండు గంటల గ్యాప్ ఇచ్చిన అనంతరం నిద్రపోవాలి.రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోతే డయాబెటీస్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

### పడుకునే విధానం

ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి తలకిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . ఇలా నిద్రపోవడాన్ని వామ కుక్షి అవస్థలో విశ్రమించటం అంటారు. ఎవరైనా అలసటకు గురైనప్పుడు ఇలా ఎడమ వైపున తిరిగి పడుకుంటే అలసట తొలగి పోతుంది. మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు.

### ప్రయోజనాలు..

గర్భిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది. గర్భాశయంకు , కడుపులోని పిండానికి, మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది . వీపు , మెడ నొప్పులున్నవారికీ ఉపశమనం ఇస్తుంది. శరీరంలో వున్న విష, వ్యర్థ పదార్థలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది . కాలేయం, మూత్ర పిండాలు సక్రమంగా పని చేస్తాయి . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగుతుంది. గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేస్తుంది. ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు.

### గురకకు చెక్

చాలా మంది గురకపెట్టి నిద్రిస్తుంటారు. దీని వల్ల ఎదుటి వరికి ఇబ్బంది ఏర్పడుతుంది. కానీ ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల శ్వాసనాళాలు తెరిచి ఉంచడం వల్ల గురక రాకుండా నిరోధిస్తుంది. గర్భిణులు కూడా ఎడమ వైపు తిరిగి పడుకోవవడం వల్ల కడుపులో పిండం, కిడ్నీలకు రక్తప్రసరణ బాగా జరిగి ఆరోగ్యం బాగుంటుంది. దీని వల్ల వారికి ఇతర సమస్యలు రాకుండా చేయడంలో ఇది పరోక్షంగా సాయపడుతుంది. అందుకే మనం ఎడమ వైపు తిరిగి పడుకోవడానికి ప్రయత్నిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

### క్లీనింగ్

ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల మన శరీరంలోని మలినాలు బయటకు పంపించేందుకు మన జీర్ణవ్యవస్థ బాగా పనిచేస్తుంది. ఆరోగ్య పరిరక్షణకు ఇది ఎంతగానో దోహదపడుతుంది. అందుకే అందరు ఎడమ వైపు తిరిగి పడుకునేందుకు ప్రయత్నించడం వల్ల మన రోగ నిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. దేహ రక్షణకు ఇలాంటి అలవాటు చేసుకుంటే మనకే మంచిది. ఇన్ని రకాల సమస్యల నుంచి విముక్తి కలిగించంలో ఎడమ వైపు తిరిగి పడుకోవడం సాయపడుతుందని తెలుసుకుని ఆ దిశగా ప్రయత్నించి రోగాలను దూరం చేసుకోండి.

## ఈ దేశాల్లో 16 ఏండ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్.. మన దేశంలో పరిస్థితి ఏంటి.?




సోషల్ మీడియాను తాత్కాలికంగా బ్యాన్? చేసిందని నేపాల్? దేశంలో జెన్? జెడ్? యువతు పెద్ద ఉద్యమమే చేశారు. దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు సోషల్ మీడియా అనేది ప్రజల్లో ఎలా నాటుకుపోయిందో అని. ఇదే కాదు.. గతంలో మనదేశంలోనే కొందరు స్టూడెంట్స్?ని తమ క్యాంపస్ గురించి, తాము చేసే పోరాటం గురించి అడిగితే సమాధానం చెప్పలేకపోయారు. ముఖ్యంగా యువత, టీనేజర్స్ సోషల్ మీడియా మాయలో పడి రియల్? లైఫ్?లో వాస్తవాలకు దూరమవ్వడమే కాకుండా చదువుకు కూడా ఎగనామం పెట్టేస్తున్నారు. ఇలాగే ఉంటే దేశాన్ని అభివృద్ధి చేయాల్సిన యువత తమ వ్యక్తిగత జీవితాల్లో కూడా ఓడిపోతారనే భయంతో, బాధ్యతతో కొన్ని దేశాలు సోషల్ మీడియాను బ్యాన్ చేశాయి. మరీ ముఖ్యంగా పదహారేండ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడినా, చూసినా ఊరుకోం అంటూ హెచ్చరించాయి.

ప్రస్తుతం 16 ఏండ్ల లోపు పిల్లల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సోషల్ మీడియాను బ్యాన్ చేసిన వాటిలో ఐదు దేశాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఆస్ట్రేలియాలో డిసెంబర్ 10 నుంచి 16 ఏండ్ల లోపు పిల్లలు వాడుతున్న అన్నిరకాల సోషల్ మీడియా అకౌంట్లు డీయాక్టివేట్ కానున్నాయి. ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కారణం.. 37 శాతం మంది హానికర కంటెంట్? చూస్తున్నారని తెలిసింది. దీంతో పిల్లల మెంటల్? హెల్త్?కి హాని జరగకుండా కాపాడేందుకు బ్యాన్ చేసినట్లు ఆ దేశం తెలిపింది. ఒకవేళ వాడితే.. 50 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల వరకు జరిమానా ఉంటుంది. ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, మతవిద్వేషాలను రెచ్చగొట్టే కంటెంట్ తగ్గించేందుకు 8 మిలియన్ల మంది పౌరులను కాపాడేందుకు మలేసియాలో 2026 జనవరి 1 నుంచి బ్యాన్ అమల్లోకి రానుంది.

### ఈయూ రూల్స్‌కు మద్దతు

ఈ ఏడాది యూరోపియన్ యూనియన్(ఈయూ) ఆన్‌లైన్ సేఫ్టీ, మొబైల్ ఫోన్ వాడకం తగ్గించేందుకు, స్కూల్లో వయొలెన్స్ అరికట్టేందుకు, మెంటల్ హెల్త్‌ను కాపాడేందుకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనుకుంటోంది. ఫ్రాన్స్‌లో గతంలో పేరెంటల్ పర్మిషన్ లేకుండా15 ఏండ్ల వాళ్లు సోషల్ మీడియా వాడకుండా డిజిటల్ కర్ఫ్యూ విధించింది. 11 ఏండ్ల పిల్లలకు మొబైల్ ఫోన్ బ్యాన్ చేసింది. స్పెయిన్ దేశం 16 ఏండ్ల లోపు వాళ్ల డేటా ప్రొటెక్షన్ కోసం పూర్తి యాక్సెస్‌ను 2024లోనే బ్యాన్ చేసింది. ఈ ఏడాది 15 ఏండ్ల బ్యాన్ ప్రొపోజల్‌లో భాగమైంది. డెన్మార్క్? యూత్? మెంటల్ హెల్త్, సోషల్ మీడియా అడిక్షన్ తగ్గించేందుకు యూరోపియన్ యూనియన్? డేటా రూల్స్?కు అనుగుణంగా 15 ఏండ్ల లోపు వాళ్లకు బ్యాన్? లేదా పేరెంటల్? పర్మిషన్?తో వాడేందుకు అనుమతించింది. దీన్ని ఈ ఏడాదే అమలు చేసింది ఆ దేశం.

### మన పరిస్థితేంటి?

మనదేశానికొస్తే... సోషల్ మీడియాపై పూర్తి నిషేధం లేదు. కానీ పిల్లల మానసిక ఆరోగ్యం, సైబర్ బుల్లియింగ్, హానికర కంటెంట్? నుంచి సేఫ్టీ కోసం కఠిన రూల్స్ అమల్లో ఉన్నాయి. ప్రధానంగా డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్?, 2023 కింద డ్రాఫ్ట్ రూల్స్? ప్రకటించారు. అవేంటంటే.. 18 ఏండ్ల లోపు పిల్లలకు పేరెంటల్ కన్సెంట్ తప్పనిసరి. సోషల్ మీడియా అకౌంట్?లు లేదా పర్సనల్ డేటా ప్రాసెసింగ్ కోసం పేరెంట్స్ వెరిఫైబుల్? కన్సెంట్? అవసరం. అంటే పేరెంట్ అప్రూవ్ చేయకుండా అకౌంట్ క్రియేట్ కాదు. ఇది ఈ ఏడాది జనవరిలో ఈ రూల్స్ రిలీజ్? అయ్యాయి. పబ్లిక్? ఫీడ్?బ్యాక్? ఫిబ్రవరి 18 వరకు ఆన్?లో ఉంది. త్వరలోనే కొత్త చట్టాన్ని తీసుకురానుంది. బ్యాన్? అవసరమా? అంటే.. మనదేశంలో14 నుంచి 16 ఏండ్ల వాళ్లు 82 శాతం మంది ఉన్నారు. కొన్ని వందల మిలియన్ యూజర్స్?లో చాలామంది కిడ్స్ ఉన్నారు. ఎక్కువగా యూజ్ చేయడం వల్ల డిప్రెషన్, సూసైడ్ రేట్?లు పెరిగాయి. ఇలాంటి వాటి నుంచి పిల్లలను కాపాడుకోవడానికి అంటున్నారు.

అప్పట్లోనే.. మొదట్లో సోషల్? మీడియాను బ్యాన్ చేసిన దేశాల్లో చైనా, ఇరాన్, ఉత్తర కొరియా, రష్యా, తుర్కెమెనిస్తాన్? ఉన్నాయి. చైనా.. 2009లోనే ఫేస్?బుక్?, ఇన్?స్టాగ్రామ్?, ట్విట్టర్, యూట్యూబ్, వాట్సాప్?, టిక్?టాక్, గూగుల్ వంటి యాప్స్?ను బ్యాన్ చేసింది. ఆ సంవత్సరంలో జరిగిన షిన్? జియాంగ్ అల్లర్ల తర్వాత ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం, వెస్టన్? ఇంపాక్ట్?ని అరికట్టడానికి గ్రేట్? ఫైర్? వాల్? ద్వారా పూర్తి నిషేధం ప్రకటించింది. ఇది నేటికీ కొనసాగుతోంది. ఇరాన్?లో కూడా అదే సంవత్సరం రాష్ట్రపతి ఎన్నికల సమయంలో చెలరేగిన ఆందోళనల కారణంగా బ్యాన్ చేసింది. 2022లో ఇన్?స్టాగ్రామ్?పై కూడా బ్యాన్ విధించింది. 2016లో ఉత్తర కొరియా తమ ప్రజలకు బయటి సమాచారం నుంచి దూరం పెట్టాలని సోషల్ మీడియాను అధికారికంగా బ్యాన్? చేసింది. అక్కడ ఇంట్రానెట్ మాత్రమే అందుబాటులో ఉంది. 2022లో రష్యా, ఉక్రెయిన్ దాడి టైంలో ఎక్స్?ట్రిమిస్ట్? పేరుతో వ్యతిరేక కంటెంట్?ను అరికట్టడానికి బ్యాన్ చేసింది. తుర్కెమెనిస్తాన్?లో 2009లో కఠిన సెన్సార్?షిప్, 2018లో ఫేస్?బుక్?పై బ్యాన్? విధించింది.

# కపూర్ బ్యూటీ మళ్లీ సర్‌ప్రైజ్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనమ్ కపూర్ మరోసారి అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది. 2018లో వ్యాపారవేత్త ఆనంద్ ఆహుజాను వివాహం చేసుకున్న సోనమ్ కపూర్ 2022లో మొదటి సారి తల్లి అయింది. ఆ సమయంలోనూ తాను తల్లి కాబోతున్నాను అంటూ సర్‌ప్రైజింగ్ ఫోటోలు షేర్ చేసింది. బేబీ బంప్‌తో సోనమ్ కపూర్ షేర్ చేసిన ఫోటోలు ఆ సమయంలో

చర్చనీయాంశం అయ్యాయి. స్టార్ హీరోయిన్ తల్లి కాబోతుంది అంటూ తెగ ప్రచారం జరిగింది. మొదటి సారి బాబుకు జన్మనిచ్చిన సోనమ్ కపూర్ దంపతులు అతడికి వాయు అని పేరు పెట్టారు. వాయు ఇప్పుడు మూడు ఏళ్ల వయసు పిల్లాడు. ఇంతలోనే అతడు అన్న కాబోతున్నాడు అంటూ అధికారికంగా ప్రకటన వచ్చింది. వాయు అన్న కాబోతున్నట్లుగా అధికారికంగా సోనమ్ కపూర్ ఫోటోలు షేర్ చేసి మరీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

**బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రెగ్నెంట్...**

సోనమ్ కపూర్ పింక్ కలర్ డ్రెస్‌లో బేబీ బంప్‌తో ఉన్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగానే సెలబ్రిటీల యొక్క ప్రెగ్నెన్సీ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. కానీ సోనమ్ కపూర్ యొక్క సెకండ్ ప్రెగ్నెన్సీ పెద్దగా చర్చ జరగలేదు. సోషల్ మీడియాలోనూ ఆమె ప్రెగ్నెన్సీ గురించి ప్రచారం జరగలేదు. దాంతో అసలు విషయం ఏంటో అనేది క్లారిటీ లేదు. ఇప్పుడు సోనమ్ కపూర్ నుంచి క్లారిటీ వచ్చింది. ఆమె బేబీ బంప్ తో ఫోటో షూట్ ఇచ్చింది. దాంతో ఒక్కసారిగా అంతా సర్‌ప్రైజ్ అయ్యారు. సాధారణంగా అయితే సోషల్ మీడియాలో ప్రచారం జరిగి ఆ తర్వాత విషయాన్ని కన్ఫర్మ్ చేస్తారు. కానీ సోనమ్ కపూర్ సెకండ్ ప్రెగ్నెన్సీ విషయం గురించి వార్తలు రాకపోవడంతో ఇప్పుడు అంతా సర్‌ప్రైజ్ అవుతున్నారు అనేది సోషల్ మీడియా కామెంట్స్‌ను చూస్తే అర్థం అవుతుంది.

**సోనమ్ కపూర్ హీరోయిన్‌గా**

హీరోయిన్‌గా సోనమ్ కపూర్ సినిమాలు గతంతో పోల్చితే తగ్గించింది. 2019 సంవత్సరం వరకు వరుస సినిమాలు చేసిన సోనమ్ కపూర్ పెళ్లి తర్వాత తగ్గించింది అనేది అభిమానుల కంప్లైంట్. హీరోయిన్‌గా సోనమ్ కపూర్ వరుస సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ఆమె నుంచి మాత్రం సినిమాలు అంతగా రావడం లేదు. 2023 లో బ్లైండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. అయినా కూడా నటిగా మంచి మార్కులు తెచ్చి పెట్టింది. ఆ వెంటనే ఒకటి రెండు సినిమా ఆఫర్లు వచ్చాయట. కానీ ఆమె మాత్రం సున్నితంగా తిరస్కరించిందని సమాచారం. రెండో ప్రెగ్నెన్సీ కారణంగా సోనమ్ కపూర్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. త్వరలోనే ఆమె రెండో బేబీకి జన్మనిచ్చిన తర్వాత సినిమాల్లో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

**అనిల్ కపూర్ కుమార్తె సోనమ్ కపూర్**

బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో అనిల్ కపూర్ కుమార్తె అయిన సోనమ్ కపూర్ మొదట్లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసింది. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 2007 సంవత్సరంలో ఆ సినిమా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో సోనమ్ కపూర్ వెనక్కి తిరిగి చూసుకోనవసరం రాలేదు. బాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోలకు జోడీగా నటించడం ద్వారా స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. ఎన్నో అవార్డులు, రికార్డులను సొంతం చేసుకున్న హీరోయిన్‌గానూ సోనమ్ కపూర్ నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు, నటిగానూ సోనమ్ కపూర్ తన సినిమాలతో మెప్పించడం జరుగుతుంది. అందుకే ఈమె సినిమాలను అభిమానించే వారు చాలా మంది ఉంటారు. సెకండ్ ప్రెగ్నెన్సీ తర్వాత సోనమ్ మళ్లీ బిజీ కావాలని అంతా కోరుకుంటున్నారు. మరి ఆమె ఉద్దేశం ఏంటో చూడాలి.

## లారిస్సా బోనేసి సొగసైన టీల్ గౌన్‌తో తల తిప్పింది



## మస్తీ 4 ప్రీమియర్ కోసం రెడ్ కార్పెట్ లుక్‌లో ఎల్నాజ్ నోరౌజీ స్టన్స్



# 2026 లో లేడీ సూపర్ స్టార్ లైనప్ ఇలా!

లేడీ సూపర్ స్టార్ నయనతార 2025 లో %-%టెస్ట్%-% అనే ఒకే ఒక్క చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది. గత ఏడాది కూడా %-%బియోండ్ ది ఫెయిరీ టేల్ %-%అనే చిత్రంతోనే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇలా రెండేళ్ల కాలంలో కేవలం రెండు సినిమాలతోనే థియేటర్లోకి వచ్చింది. దీంతో వెండి తెరపై నయన్ కనిపించి చాలా గ్యాప్ వచ్చినట్లు అభిమానులు భావిస్తున్నారు. కానీ కొత్త ఏడాదిలో మాత్రం 2024-25 లెక్కలన్నింటిని సరిచేయబోతుంది. అమ్మడు 2026లో వరుస సినిమాలతో అలరించడం ఖాయం. %-%మనాన్ ఘాటీ సిన్స్%-% 1960 షూటింగ్ ఇప్పటికే పూర్తి చేసింది.

**ఆన్ సెట్స్ లో బిజీ బిజీగా:**

ప్రస్తుతం ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. వచ్చే ఏడాది ఆరంభంలోనే ఆసినిమా రిలీజ్ కానుంది. అలాగే తమిళ్, మలయాళంలో తెరకెక్కిన %-%డియర్ స్టూడెంట్స్%-% అనే చిత్రం కూడా విడుదలవుతుంది. ఆసినిమా కూడా చిత్రీకరణ ముగించుకుని నిర్మాణానంతర పనుల్లో ఉంది. జనవరిలో సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతున్న %-%మన శంకర వరప్రసాద్ గారు%-% చిత్రంతోనూ అలరించనుంది. ఇందులో అమ్మడు మెగాస్టార్ చిరంజీవికి జోడీగా నటిస్తోన్న సంగతి తెలిసిందే. అలాగే %-%టాక్సిక్%-% అనే పాన్ ఇండియా చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. యశ్ హీరోగా నటిస్తోన్న చిత్రమిది.

**నయన్ నామ సంవత్సరం**

సమ్మర్ కానుకగా చిత్రం రిలీజ్ కానుంది. %-%పేట్రియేట్%-% అనే మలయాళం చిత్రంలోనూ నటిస్తోంది. అలాగే తమిళ్ లో %-%మూకుత్తి అమ్మన్ 2%- , -%హాయ్%-, -%రఖియే%-% అనే మరో మూడు చిత్రాల్లోనూ నటిస్తోంది. ఈ మూడు షూటింగ్ దశలో ఉన్నాయి. వీటిలో రెండు చిత్రాలు 2026 మిడ్ లో, మరో సినిమా ఏడాది ముగింపులో రిలీజ్ కానున్నాయి. తాజాగా నటసింహ బాలకృష్ణ 111వ చిత్రంలోనూ హీరోయిన్ గా ఎంపికైన సంగతి తెలిసిందే. బాలయ్య తో కలిసి నాల్గవ సారి నటిస్తోంది. మొత్తంగా 2026 లో అమ్మడు తొమ్మిది రిలీజ్ లతో ప్రేక్షకుల్ని అలరించడం ఖాయం. చాలా కాలం త ర్వాత నయన్ ఒకే సారి ఇన్ని సినిమాలతో రావడం ఇదే.

**2026 లో ఫుల్ జోష్ తో:**

సక్సస్ తో నిలదొక్కుకున్న సమయంలో ఒకే ఏడాది ఆరేడు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలో ఉండేది. కాల క్రమంలో అమ్మడు సినిమాల సంఖ్య తగ్గించింది. దీంతో రిలీజ్ లు తగ్గాయి. లేడీ ఓరియేంటెడ్ చిత్రాల్లో నటించాలి అన్న ఆసక్తి కారణంగా చాలా సమయాన్ని వృద్దా చేసింది. కొన్ని కథలు నచ్చినా సరైన దర్శకులు సెట్ కాకపోవడం..మరికొన్ని నచ్చక పోవడంతో పట్టాలెక్కడంలో జాప్యం చోటు చేసుకుంది. కొత్త ఏడాదిలో మాత్రం వరుస రిలజ్ లతో అభిమానుల్లో మళ్లీ జోష్ నింపనుంది.

